RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశమ్

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 62 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి బుధవారం15-04-2026 పేజీలు :8 వెల : రూ.1-00

## అంబేడ్కర్‌కు మోడీ నివాళులు

### దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి అపూర్వమని వెల్లడి




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 :** డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొని యాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మిం చేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరా లకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయ నకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయ బద్ధమైన, ప్రగతి శీల సమాజాన్ని నిర్మిం చేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తి నిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు. మరోవైపు అంబేడ్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్రా ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు.

దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేడ్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు

## క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

### - తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ సెంటర్‌కు శ్రీకారం
### - భవిష్యత్‌లో కీలక శక్తిగా మారనుందన్న చంద్రబాబు






**అమరావతి, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** రేపటి ప్రపంచాన్ని శాసించే టెక్నాలజీకి కేంద్రంగా అమరావతి సాంకేతిక రంగం సంబంధించి మరో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశంలో మొట్టమొదటి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్‌ను సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంగళవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం వర్సిటీ, గన్నవరం మేధాటవర్స్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను ఎస్ఆర్ఎం వర్సిటీ నుంచి ముఖ్యమంత్రి ప్రారంభించారు. 1ఎస్, 1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను సీఎం జాతికి అంకితం చేశారు. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. దీనికి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహకారం అందించింది. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు సహా ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగ శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఎపిలోని వివిధ వర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. టెక్నాలజీని అర్థం చేసుకుని ప్రోత్సహించే నాయకత్వం దేశానికి అవసరమని, ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉండటం దేశానికి అదృష్టమని వ్యాఖ్యానించారు. అమరావతి క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం ఎనిమిది నెలల్లోనే ఈ క్వాంటం ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ..క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తును నిర్ణయించే కీలక శక్తిగా మారనుందని అన్నారు. తరువాయి 2లో..

## లోక్‌సభ స్థానాలు 850కి పెరగనున్నాయా..

### పునర్విభజన బిల్లుకు రంగం సిద్ధం..



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 :** లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 850కి పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు నియోజక వర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఈ నెల 16న పార్ల మెంట్‌లో ప్రవేశపెట్టనుంది. వివిధ రాష్ట్రాల లోక్‌సభ సీట్లను 815కు, కేంద్ర పాలిత ప్రాంతాల సీట్లను 35కు పెంచ బోతు న్నట్టు వార్తలు వస్తున్నాయి. దీంతో మొత్తం సీట్ల సంఖ్య 543 నుంచి 850కి చేరొచ్చని సమా చారం.ఈ రెండు బిల్లుల గురించి పార్లమెంటరీ వ్యవహారాల శాఖకు, ఎంపీలకు కేంద్రం సమాచారం ఇచ్చింది. ఆ ప్రతులను వారికి పంపింది. నియోజకవర్గాల పునర్విభజన గురించి గత రెండు వారాలుగా రాజకీయ వర్గాల్లో జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. ఆ ముసాయిదా చట్ట ప్రతులను మంగళవారం తొలిసారిగా ఎంపీలకు కేంద్రం పంపింది. పార్లమెంటు గురువారం తరువాయి 2లో..

## బిహార్ నూతన సీఎంగా సమ్రాట్ చౌదరీ..



**బీహార్, ఏప్రిల్ 14 :** బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ కాసేపటి క్రితమే రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది

ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా తరువాయి 2లో..

## సౌరశక్తితో విద్యుత్ ఆదా


### - ఆదాయం కూడా తెచ్చి పెడుతుంది - స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**అనకాపల్లి, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** సౌర శక్తి ద్వారా విద్యుత్ సమస్యను పరిష్క రించుకోగలమని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అధిక బిల్లులు వస్తున్నాయని బాధపడేవారు వెంటనే సోలార్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు నియోజకవర్గంలో 2000కుపైగా గృహాల్లో సోలార్ యూనిట్లను ఉచితంగా ఏర్పాటు చేశామన్నారు. వారు వాడుకోగా మిగిలిన విద్యుత్తు ఏపీ ట్రాన్స్‌కో తీసుకొని గృహ వినియోగదారులకు బిల్లు చెల్లిస్తుందన్నారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ తరువాయి 2లో..

## పీఎం సూర్య ఘర్ పథకంతో ఎస్సీ, ఎస్టీ గృహాలకు 'సౌర' వెలుగులు"

### - విశాఖ జిల్లాలో 3,595 మంది లబ్ధిదారులకు సోలార్ ప్యానెల్స్ కేటాయింపు
### - లబ్ధిదారులపై పైసా భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత
### - నాబార్డ్ లోన్, కేంద్ర సబ్సిడీతో అమలవుతున్న వినూత్న పథకం - జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఏప్రిల్ 14 :** చినవాల్తేరు లోని రెల్లివీధిలో పథక లబ్ధిదారుడు ఆకుల సుధాకర్ గృహంపై ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్‌ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వితేజ్ తో కలిసి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న "పీఎం సూర్య ఘర్ : ఎస్సీ-ఎస్టీ సోలరైజేషన్" పథకం విశాఖ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోందని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. ఒక్కో గృహానికి 2 కిలోవాట్ల (2నిఖజూ) సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సుమారు 1.1 నుండి 1.2 లక్షల రూపాయల ఖర్చు అవుతుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం 60,000 రూపాయల సబ్సిడీ అందిస్తుండగా, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం నాబార్డ్ (చీూదీూ=ఔ) ద్వారా రుణం పొంది భరిస్తోందని తద్వారా లబ్ధిదారులకు ఇది పూర్తిగా ఉచితంగా లభిస్తుందని అన్నారు. ?2 కిలోవాట్ల ప్లాంట్ ద్వారా నెలకు సుమారు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం అందుతున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం యథావిధిగా కొనసాగుతుందని, ఉత్పత్తి అయిన విద్యుత్‌ను 'గ్రాస్ మీటరింగ్' ద్వారా గ్రిడ్‌కు అనుసంధానిస్తామని తెలిపారు. ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వితేజ్ మాట్లాడుతూ ?విశాఖపట్నం జిల్లాలో ఇప్పటివరకు 3,595 మంది లబ్ధిదారులను గుర్తించి, 7.19 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్‌లను కేటాయించ తరువాయి 2లో..

## 3 ఉచిత సిలిండర్లు..
## మహిళలకు రూ.2వేలు
### భాజపా మ్యానిఫెస్టో



**తమిళనాడు, ఏప్రిల్ 14 :** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీలు ఎన్నికల హామీ లను విడుదల చేసే పనిలో నిమగ్న మయ్యాయి. తాజాగా భాజపా కూడా ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేసింది. మహిళలకు నెలకు రూ.2వేలు, ఆర్థిక సాయం కింద ప్రతి ఇంటికి ఒకేసారి రూ.10,000, పొంగల్, దీపావళి, తమిళ కొత్త తరువాయి 2లో..

మొదటిపేజీ తరువాయి...

## క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత ముఖ్యమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ ఎంత అవసరమో, ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ కూడా అంతే కీలకమని వివరించారు. ఈ రంగంలో ముందంజలో ఉన్న దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశ ముందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ తయారీ క్వాంటం కంప్యూటర్ దేశానికి గర్వకారణమని, అమరావతి క్వాంటం వ్యాలీ రాష్ట్రానికే కాకుండా దేశానికీ ప్రతిష్ఠను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టి చేయడానికి కీలక వేదికలుగా నిలవనున్నాయి.

పరిశోధ కులు, విద్యార్థులు, కంపెనీలు క్వాంటం టెక్నాలజీని వినియోగించు కునేలా వీటి ద్వారా అవకాశాలు విస్తరించ నున్నాయి. క్వాంటం సైన్స్‌కు వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో...

ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభిం చడం గర్వకారణమని సీఎం అన్నారు.

## లోక్‌సభ స్థానాలు 850కి పెరగనున్నాయా..

నుంచి మూడు రోజుల పాటు సమావేశమవుతుంది. ఆ సమావేశాల్లోనే ఈ రెండు బిల్లులను కేంద్రం ప్రవేశపెట్టనుంది. లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్రం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసి సీట్ల పెంపు కార్యక్రమాన్ని పూర్తి చేయనుంది. అన్నీ అనుకున్నట్టు జరిగితే 2029 ఎన్నికల్లో 850 ఎంపీ స్థానాలకు ఎలక్షన్స్ జరుగుతాయి. కాగా, అన్ని రాష్ట్రాలకు సగటున లోక్‌సభ, అసెంబ్లీ సీట్లను 50 శాతం పెంచాలని కేంద్రం భావిస్తున్నట్టు సమాచారం. దీని వల్ల అన్ని రాష్ట్రాలకూ ఇప్పుడున్న రాజకీయ ప్రాతినిధ్యం యథాతథంగా కొనసాగే అవకాశం ఉంటుంది.

## సౌరశక్తితో విద్యుత్ ఆదా

పక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ఎ÷-లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. నేరగాళ్లు, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, ఎన్డీపీఎస్ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో నర్సీపట్నం నియోజక వర్గంలో గంజాయి రవాణా, రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేస్తామని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు. గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. ఆరు నెలల్లో పూర్తిగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. అలాగే వీధి రౌడీలను నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## బిహార్ నూతన సీఎంగా సమ్రాట్ చౌదరీ..

ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. కాగా, ఏప్రిల్ 15వ తేదీన బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

### 3 ఉచిత సిలిండర్లు..

## మహిళలకు రూ.2వేలు

పేర్కొంది. తమిళనాడు భాజపా నేతల సమక్షంలో కేంద్ర మంత్రి జేపీ నడ్డా దీనిని విడుదల చేశారు.

- ప్రతి కుటుంబంలో మహిళా పెద్దకు నెలకు రూ.2,000 ఆర్థికసాయం

ఏడాదికి మూడు ఉచిత ఎల్పీజీ సిలిండర్లు (పొంగల్, దీపావళి, తమిళ కొత్త సంవత్సరం రోజున) - ఆర్థికసాయం కింద ప్రతి ఇంటికి ఒకేసారి రూ.10,000 - మహిళలకు ఇ-స్కూటర్ల కొనుగోలుపై రూ.25,000 రాయితీ

- జల్లికట్టు ఎద్దులను పెంచేవారికి నెలకు రూ.2,000 సాయం
- జల్లికట్టులో పోటీపడి మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్-గ్రేషియా
- మహిళలకు రూ.8000 విలువైన కూపన్ (టీవీ వంటి గృహోపకరణాలు కొనుక్కోవడం లేదా మార్చుకోవడానికి)
- తొలిసారి ఇల్లు కొనుగోలు చేసే మహిళలకు 3శాతం స్టాంప్ డ్యూటీ రాయితీ
- రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, విశ్వ విద్యాలయాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు

రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో స్థానిక నివాసితుల కోసం

ప్రతిరోజూ రెండు గంటల దర్శన సమయాల కేటాయింపు వంటి హామీ లను ప్రకటించారు.

## పీఎం సూర్య ఘర్ పథకంతో ఎస్సీ, ఎస్టీ గృహాలకు 'సౌర' వెలుగులు"



డమైనదని. దీని కోసం మొత్తం 41.35 కోట్ల రూపాయలను వెచ్చించనున్నట్లు వెల్లడించారు. ఈ సోలార్ ప్లాంట్ల కాలపరిమితి 25 ఏళ్లు ఉంటుందని, దీనివల్ల విద్యుత్ బిల్లుల భారం తగ్గడమే కాకుండా పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈపీడీసీఎల్ అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### చిక్కడపల్లి దేవస్థానం ఇవో సస్పెన్షన్

**హైదరాబాద్, ఏప్రిల్14 :** హైదరాబాద్ నగరంలోని చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈవో కే.రామాంజనేయులును దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు సస్పెండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అవకతవకలు గుర్తించిన కమిషనర్ ఈవోను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దాతలు ఇచ్చిన బంగారు, వెండి ఆభరణాలపై సరైన లెక్కలు లేవని గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి



**నెల్లూరు, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని స్థానిక ట్రంక్ రోడ్ లోపల నందు మానవ హక్కుల సంఘం, వినియోగదారుల పరిరక్షణ ఫోరం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించడం జరిగింది, మానవ హక్కులు వినియోగదారుల పరిరక్షణ ఫోరం వ్యవస్థాపకులు కేవీ రాఘవయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అల్ప సంఖ్య క వర్గాల ప్రజల హక్కుల రాజ్యాంగం ద్వారా రక్షణ కల్పించిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు అంబేద్కర్ ఆశయా లు మనందరికీ మార్గదర్శకంగా, ఆయన ఆశయాలు సాధనకు బడుగు బలహీన ప్రజలు పునరంకితం కావాలని, నెలకు ఒకసారైనా మన చుట్టుపక్కల ఉన్న గ్రామాలను సందర్శించి ఆయా గ్రామ ప్రజల అభివృద్ధి కోసం వారి సమస్యలపై స్పందించి పరిష్కార దశగా మనం పోరాడాలని పిలుపునిచ్చారు మానవ హక్కుల సంఘం వినియోగదారుల పరిరక్షణ ఫోరం జిల్లా అధ్యక్షులు కాంతారావు మాట్లాడుతూ ఎస్సీలు ఎస్టీలు బీసీలు ఇంకా వెనకబడి ఉన్నారని వారందరూ కూడా ఐక్యమైతే రాజ్యాధికారం సాధించవచ్చని తెలిపారు, ఆర్.పి.ఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరు మాలకొండయ్య మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క కృషి ఫలితమే నాలాంటి ఎందరో ఉద్యోగస్తులు అయ్యారని ఆ మహానేత ఆశలను తుది కంట కొనసాగిస్తానని శపథం చేశారు, అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి పాశం నరసింహ రావు మాట్లాడుతూ, 1891 ఏప్రిల్ 14న జన్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తను మరణించే వరకు ప్రజల పక్షాన నిలిచి ఎన్నో హక్కులను సాధించే దానికి ఆర్పిఐ పార్టీని స్థాపించి, ఓటు అనే ఆయుధం ప్రజల చేతికి ఇచ్చారని, బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడిన నిజమైన స్వతంత్ర సమరయోధుడని అంటరానితనానికి వ్యతిరేకంగా దేశంలో అంటరానితనం అని భావించటం నిషేధిస్తూ చట్టసభల్లో వెలుగెత్తి చాటిన నిజమైన నాయకుడని తెలిపారు బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం పరిరక్షణ కల్పించాలని, రాజ్యాధికారంలో పాలకులుగా రాణించాలని భావించిన వ్యక్తి అన్నారు, అభివృద్ధికి నోచుకోని ప్రతి గ్రామానికి నిధులు కేటాయించి దళితులను అభివృద్ధి అయ్యేవిధంగా



ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు, విద్యా హక్కు ఓటు హక్కు మత స్వేచ్ఛ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఆయన కలలు నిజం కావాలంటే ఆయన ఆశలను అందరం కొనసాగించాలని తెలిపారు, ఆర్పిఐ నాయకులు నాగేంద్ర మాట్లాడుతూ ఇప్పటికీ వెనకబడి ఉన్న దళితుల హక్కులకై పోరాడాలని, ప్రజల పక్షాన నిలిచి ఆర్పిఐ పోరాడుతుందని తెలియజేశారు, బడుగు బలహీన వర్గాలకు అందరు ద్రాక్షగా ఉన్న రాజ్యాధికార కోసం ఐక్యంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె మధు, మండల అధ్యక్షులు ఎస్కే షబ్బీర్, ఆదిశేషయ్య, నాగేశ్వరరావు కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ తొలి ప్రధాని అయి ఉంటే ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ అవతరించేది...

### బీజేపీ, జనతా వారధి కో కన్వీనర్ మూల వెంకటరావు



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** దేశ నిర్మాణంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన అలుపెరగని కృషికి గుర్తుగా జరుపుకునే అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని విశాఖపట్నంలోని ఎల్ఐసి బిల్డింగ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ జనతా వారధి కో కన్వీనర్ మూల వెంకటరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజు నేడు అని, అంబేద్కర్ కేవలం రాజ్యాంగ శిల్పి మాత్రమే కాదు, భారతదేశాన్ని ఒక సంక్లిష్ట జాతిగా అర్థం చేసుకున్న తత్వవేత్త అని అన్నారు. సామాజికంగా విభజితమైన, ఆర్థికంగా అసమానమైన, వ్యూహాత్మకంగా బలహీనమైన దేశంగా చూశారన్నారు. ఆయన భారతదేశపు తొలి ప్రధాని మంత్రిగా ఉంటే, ఈ గణతంత్రం కేవలం స్వేచ్ఛాదేశంగా మాత్రమే కాకుండా, ఈరోజుకి ఒక ప్రపంచ శక్తిగా ఎదిగేదని, ఆర్థిక శాస్త్రవేత్తగా జలవిధాన నిపుణుడిగా ఆయన నదుల జాతీయ శక్తి సాధనాలుగా చూశారన్నారు. అంబేద్కర్ మొదటి నుంచి మహిళా సాధికారిత, సమాన హక్కులు, రాజకీయ, ఆర్థిక, సమతుల్యత కోసం పోరాడే వారని, కేంద్ర మంత్రిగా ఆయన రాజీనామాకు కారణం మహిళా సాధికారత కోసం తాను ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లును నెహ్రూ వ్యతిరేకించడమేనని ఆయన తెలిపారు. సామాజిక సంస్కర్త, విద్యావేత్త, ఆర్థిక నిపుణుడు, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, రాజ్యాంగ ప్రదాత, ప్రగాఢ దేశభక్తుడు అయిన అంబేద్కరును కులం ఆధారిత రిజర్వేషన్ అంశానికి పరిమితం చేయడం శోచనీయమన్నారు. అంబేద్కర్ స్వతంత్ర భారతదేశాన్ని మాత్రమే ఊహించ లేదు, న్యాయ సమ్మతమైన భారత దేశాన్ని ఒక విశ్వ గురువుగా భావించారన్నారు. అంబేద్కర్ తొలి ప్రధానమంత్రిగా ఉండి ఉంటే సింగపూర్ లీక్వాన్ యూ శైలిని పోలి ఉండేదని, భారతదేశం ఇప్పటికే గ్లోబల్ సూపర్ పవర్ అయి ఉండేదని, స్వతంత్ర భారతదేశ నాయకత్వాన్ని ఆయనకు దక్కనివ్వక పోవడం వల్ల మన జాతి ఒక గొప్ప ఆరంభాన్ని, అవ కాశాన్ని కోల్పోయిందని మూల వెంకటరావు తెలిపారు.

## ఆశయాలకు విరుద్ధంగా ప్రస్తుత ప్రభుత్వం : చిన్న శ్రీను



**ఆనందపురం ఏప్రిల్ 14 నేటి మనదేశమ్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం వేములవలస జంక్షన్‌లో విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమూల్యమైనవని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యతపై ఆయన చూపిన దారి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు..ఆనాడు మాజీ ముఖ్యమంత్రి అంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకువచ్చి ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారని తెలిపారు...అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం లేదని విమర్శించారు. సమాజంలో నిజమైన సమానత్వం, న్యాయం నెలకొల్పాలంటే అంబేద్కర్ సిద్ధాంతాలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో..భీమిలి నియోజక వర్గ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మాజీ కార్పొరేటర్లు, వార్డ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు నిర్వహణ



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు మంగళవారం విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం స్వామి వివేకానంద స్కూల్ ఆవరణలోని అసోసియేషన్ ఆఫీసులో పారదర్శకంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల నుంచి నాయకులు హాజరై అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ గా నెల్లూరు జిల్లా నుండి సీనియర్ నాయకుడు అన్వర్ భాష ను,రాష్ట్ర అధ్యక్షునిగా ప్రకాశం జిల్లా నుండి పార్వత రెడ్డి కిషోర్ బాబును , ప్రధాన కార్యదర్శిగా విశాఖ నుంచి ప్రకాశం విద్యానిలయం కరస్పాండెంట్ బివి మురళి మనోహర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదనపు ప్రధాన కార్యదర్శిగా కడప జిల్లా నుండి ఏ గోపాల్ రెడ్డి, కోశాధికారిగా తూర్పుగోదావరి జిల్లా నుండి మల్లాడి రాజు, గౌరవ అధ్యక్షురాలిగా కాకినాడ జిల్లా నుండి పి వసంత, సహాయ కార్యదర్శిగా ఉత్తరాంధ్ర నుంచి సి హెచ్ వి ఆర్ మూర్తి , ఉత్తరాంధ్ర రీజియన్ అధ్యక్షునిగా జి ఎస్ నాయుడు లను ఎన్నుకున్నారు. అదే విధంగా ప్రతి జిల్లా నుండి ఒక్కొక్కరిని ఉపాధ్యక్షునిగా, సహాయ కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన అన్వర్ భాషా మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాల నుండి ప్రైవేట్ బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ దివంగత కేఎస్ఎన్ మూర్తి సారథ్యంలో ఎన్నో ఉద్యమాల్లో పాల్గొందన్నారు. ఆయన లేని లోటు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎవరూ తీర్చలేనిదని, ఆయన ఆశయ సాధనకు నూతన కార్యవర్గం కృషి చేస్తామని తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బివి మురళీ మనోహర్ మాట్లాడుతూ గడిచిన 30 సంవత్సరాల్లో తమ అసోసియేషన్ ఎన్నో ప్రైవేట్ విద్యాసంస్థలను నిలబెట్టిన ఘనత సంపాదించుకుందని నూతన కార్యవర్గం కూడా అసోసియేషన్ అభివృద్ధికి కట్టుబడి, సీనియర్ల సూచనలతో ముందుకు నడుస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు పార్వత రెడ్డి కిషోర్ బాబు మాట్లాడుతూ తాను గతంలో అసోసియేషన్ లో సుదీర్ఘ కాలం రాష్ట్ర కోశాధికారిగా, జిల్లా అధ్యక్షునిగా దివంగత కేఎస్ఎన్ తో కలిసి పనిచేసే అదృష్టం కలిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సభ్యులందరూ తనపై నమ్మకముంచి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. సభ్యులందరూ సహకరించాలని కోరారు. విశాఖ జిల్లా కార్యవర్గం జిల్లా అధ్యక్షుడు కొణతాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం సూరిబాబు, కోశాధికారి శాంతినికేతన్ శ్రీనివాస్, అదనపు ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, పలువురు జిల్లా స్థాయి నాయకులు, రాష్ట్రస్థాయి నాయకులు,రాష్ట్రం నలుమూలల నుంచి నియోజకవర్గ స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. WAT-TRD-93-24-25
తేదీ: 09.04.2026

**పని పేరు మరియు ప్రదేశం:** కోరాపుట్ వైపుగా NMAG సైడింగ్‌నకు డైరెక్టు రిసెప్షన్ మరియు డిస్పాచ్ సదుపాయమునకు అంబాగావ్ (AGB) మరియు అమగురా (AGZ) మధ్యన మిడ్ సెక్షన్ కనెక్టివిటీ ఏర్పాటు కొరకు పనులు.

**టెండరు విలువ:** ₹ 1,22,27,298.70, బయాన: ₹ 2,44,600/-, పని పూర్తి చేయు కాలం: 11 నెలలు.

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 04.05.2026న 1500 గంటలకు.

పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (TRD) వాల్తేరు


PR-43/R/26-27

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# యుద్ధోన్మాద మత్తు దిగితేనే.... ప్రపంచశాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజిమెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్దరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. హర్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. హర్మూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెల్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెల్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెల్ల నుంచి 7 లక్షల బ్యారెల్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిం చాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

# ఆంజనేయ స్వామికి సింధూర అర్చన



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (నేటి మన దేశమ్) :** జాతీయ రహదారి సూర్య నగర్లో వేంచేసి ఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామివారికి ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్ర దాయంలో సింధూర అర్చన, ప్రత్యేక పూజలు, ఘనంగా నిర్వహించారు తదుపరి వడమాల తమలపాకుల మాలతో ఉత్సవమూర్తిని అలంకరించి ధూప దీప నైవేద్య మంత్రపుష్ప ములు సమర్పించి విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదములు అందజేశారు . వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు ఆలయ కమిటీ సభ్యులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ స్థానికులు పరిసర ప్రాంతవాసులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

**హనుమజ్జయంతి** : మే నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మూడు రోజులు పాటు హనుమజ్జయంతి ఉత్సవాలను ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు తెలిపారు . భక్తులందరూ పాల్గొని స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించమని కోరారు.

# వేపాడ మండలంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**వేపాడ మండలం, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వేపాడ మండలంలోని వేపాడ, బల్లంకి, వావిలపాడు, జాకేరు, వల్లంపూడి తదితర గ్రామాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామాలన్నింటి లోనూ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి, ఆయనకు నివాళులు అర్పించారు. వేపాడ గ్రామంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమానికి ఏపీ దళిత కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాలి ఈశ్వర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబే ద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ ఆచరించా లని, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని తెలిపారు.

ఈ వేడుకల్లో స్థానిక నాయకులు వేపాడ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంప వెంకట రావు, జడ్పిటిసి ఎస్ అప్పారావు, దేబార్కి కిరణ్ ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు అంబేద్కర్ జీవిత విశేషాలపై ప్రసంగాలు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టు కున్నారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వ హించి, అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలు చేపట్టారు. ఈ వేడుకలు ఉత్సాహ భరితంగా సాగి, మండలవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు విశేషంగా నిలిచాయి.

# అనంతగిరి మండలంలో ఘనంగా భారతరత్న రాజ్యాంగం గ్రంథకర్త డా॥ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు




**అనంతగిరి, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్)** : అల్లూరి జిల్లా, అనంతగిరి మండలం, పరిధిలో శ్రీ నాగేశ్వరరావు మాస్టర్ అధ్యక్షతన జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 జయంతి సందర్భంగా నాయకులు ప్రజాసంఘాలు ఉద్యోగ సంఘాలు అందరూ కలిసి పూలమాల దండలు వేసి అందరూ నివాళులర్పించారు. 135వ జయంతి సంద ర్భంగాముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు. అనంతగిరి మండలం జడ్పి టిసి సభ్యులు. డి.గంగరాజు జై భారత్ నేషనల్ పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు. బి చంటి బాబు APS అనంతగిరి మండల అధ్యక్షులు. సోమేల స్వామి, టోకూరు మాజీ సర్పంచ్. కిల్లో మొస్య,అనంతగిరి మండలం వైసిపి మాజీ ఎంపీపీ. శెట్టి నీలమణి అనంతగిరి మండల వైసిపి మండల అధ్యక్షులు. కొర్ర సూర్య నారా యణ వారితోపాటు రాజకీయ నాయకులు ప్రజాసంఘాలు ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయులు, బాలురు బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జై భీమ్ జై భీమ్ అని నినాదాలు చెప్పి ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు చాక్లెట్ బిస్కెట్లు పంచుకున్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆలమూరు (కోనసీమ) ఏప్రిల్ 14 (నేటి మన దేశమ్) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా ఎంపీడీవో ఏ.రాజు మండల పరిధిలో వివిధ గ్రామాల్లో పర్యటించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి జై భీమ్ జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన దేశానికి ఎనలేని సేవలు అందించి బడుగు బలహీన వర్గాల పేద వర్గాల అందరికీ కూడా సమ న్యాయం కల్పించేలా రాజ్యాంగ సవరణలో ఎన్నో పొందుపరిచారన్నారు. ఈరోజు ఆయన మన ముందు లేకపోయినా మన గుండెల్లో చిరస్థాయిగా ఎప్పటికీ నిలిచి ఉంటారని ఆయన కొనియాడారు.

# బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (నేటి మన దేశమ్) :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులుఏమ్ ఏమ్ ఎన్ పరుశురామరాజు అధ్యక్షతన, బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో విశాఖ ధాబా గార్డెన్స్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు లో పాల్గొన్న బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ ఈ సందర్భంగా మాధవ్ మీడియా తో మాట్లాడుతూ...."సమాజ సమానత్వానికి ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా...భారతీయ జనతా పార్టీ ఘనంగా నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ...అంబేద్కర్ చూపిన మార్గమే దేశానికి దిక్సూచి అని అన్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధనలో అంబేద్కర్ ఆలోచనలు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన సిద్దాంతాలను ఆచ రిస్తూ... సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడమేమా పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు." ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజక వర్గం శాసనసభ్యులు మరియు బిజెపి ఫ్లోర్ లీడర్ పి విష్ణుకుమార్ రాజుతో పాటు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవలోనే భగవంతుడు ఉంటాడు..

### - అదే అంబేద్కర్ ఆశయం కూడా

### - 27వ వార్డులో అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన వాసుపల్లి



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (నేటి మన దేశమ్) :** 27 వార్డు వైసీపీ అధ్యక్షుడు సర్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్నీ మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ మరియు రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు ఆవిష్కరిం చారు. 27 వ వార్డ్ శంకర మఠం బ్యాక్ సైడ్ ఇందిరా సంజీవ్ భీమ్ నగర్ (ఐ. ఎస్. బి. నగర్) లో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసుపల్లి హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవలోనే భగవంతుడు ఆశీస్సులు ఉంటాయని అదే అంబేద్కర్ ఆలోచన విధానమని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లో దక్షిణ నియోజకవర్గ పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా నిర్వి రామంగా సేవలందిస్తున్నానని వెల్లడించారు. విద్యావంతు లైతేనే పేదలకు, దళితులకు న్యాయం గౌర వం.. లభిస్తా యన్నారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని సర్వేశ్వర్ రెడ్డి పిల్లలకు ప్రోత్సాహంగా పుస్తకాలు, బిస్కెట్ ప్యాకెట్ లు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో...రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ జాన్ వెస్లీ, స్టేట్ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, ఉత్తరాంధ్ర ప్రెసిడెంట్ రవిరాజు,మాజీ కార్పొరేటర్ పద్మనాభం అమ్మాజీ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజు, జిల్లా జనరల్ సెక్రెటరీ గనగల రామరాజు,స్టేట్ మేధాలు విభాగం సెక్రెటరీ ఈతలబ్బాక విజయ్,జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోని శివ రామకృష్ణ,జిల్లా మేధాలు విభాగం ప్రెసిడెంట్ మార్కండేయులు, జిల్లా ప్రెసిడెంట్ సనపల రవీంద్ర,జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కోనశంకర్, జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ చౌడిపల్లి శివ, సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకులు శ్యామ్,జిల్లా ౦ఛ సెల్ నాయాకులు, కమిటీ నాయకులు గోవింద్, పైలా అప్పలరాజు (చిన్న) జల్లిగంపల. మోహన్, కె అప్పన్న, లాజర్, ఎం. గణేష్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రికి

### రూ. 10, 000 అందజేసిన

## ద్వారకానగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు పీఎస్వీ గణేష్



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (నేటి మన దేశమ్) :** విశాఖపట్నం ద్వారకానగర్ లయన్స్ క్లబ్ విభాగం అధ్యక్షుడు లయన్ పీఎస్వీ గణేష్ సోమవారం ఆ ఆస్పత్రి మేనేజింగ్ ట్రస్టీ, లయన్ వి.ఉమా మహేశ్వరరావుకు రూ.10 వేల విరాళం అందించారు.లయన్ గణేష్ మరియు లయన్ స్వతంత్ర కుమార్ లు ఈ హాస్పిటల్ ను సందర్శించారు. ఇటీవల నిర్వహించిన జిల్లా 316-ఏ వార్షిక సదస్సులో ఈ ఆస్పత్రికి విరాళం అందజేసేందుకు వారు నిర్ణయించారు. వారు మాట్లాడుతూ లయన్స్ హాస్పిటల్ సేవలను కొనియాడుతూ, లయన్స్ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.

# గుండె నొప్పులు రావడానికి ముఖ్య కారణాలివే..





ఒక మనిషికి గుండెపోటు రావడానికి వివిధ కారణాలు ఉంటాయి. ఒత్తిడి అందులో ప్రధానమైనది. హై కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు, ఊబకాయం, డయాబెటిస్ లాంటి కారణాలు కూడా గుండెపోటుకు దారితీసే అవకాశముంది. ముందస్తు ప్రణాళికల ద్వారా, కొన్ని బ్రీతింగ్ ఎక్సర్‌సైజుల ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. తద్వారా గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చు.

- ప్రజల్లో పెరుగుతున్న గుండె సమస్యలు
- గుండె సమస్యలు దూరమవ్వాలంటే జాగ్రత్తలు అవసరం



గుండెపోటు అంటే గుండె కండరానికి అందాల్సిన రక్తం అందకపోవడం అన్నమాట. గుండెకు రక్తాన్ని అందించే రక్తనాళాల్లో ఏదైనా అకస్మాత్తుగా మూసుకుపోతే గుండె కండరానికి రక్తసరఫరా నిలిచిపోయి రక్తం ద్వారా అందాల్సిన ఆక్సిజన్, పోషకాలు అందవు. దాంతో గుండె కండరం దెబ్బతినడం మొదలవుతుంది. అలాంటప్పుడు వీలైనంత త్వరగా రక్తసరఫరాను పునరుద్ధరించకపోతే గుండె కండరం శాశ్వతంగా చచ్చుబడిపోతుంది. ఒకసారి గుండెకండరం శాశ్వతంగా చచ్చుబడితే దాని వల్ల శరీరంలోని మిగతా అన్ని అవయవాలకు రక్తం అందక రోగి మరణించవచ్చు కూడా. అందుకే గుండెపోటు వచ్చినవారిని వీలైనంత త్వరగా హాస్పిటల్‌కు చేర్చాలి.

మానసిక ఒత్తిడి కారణంగా.. అధిక రక్తపోటు, ఛాతీ నొప్పి, హృదయ స్పందన పెరగడం లాంటి సమస్యలు ఏర్పడుతాయి. దీని కారణంగా గుండె కండరాలు బలహీనపడి.. గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు కూడా పెరుగుతాయి. అందువల్ల మానసిక ఒత్తిడి తగ్గించుకుంటే మంచిది.

ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలకు ప్రధాన కారణం గుండె జబ్బులు. ప్రతి సంవత్సరం 17.9 మిలియన్ల మంది గుండె జబ్బులతో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. అందులో 85 శాతం మంది హార్ట్ అటాక్, స్ట్రోక్ ద్వారా ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. గుండె జబ్బులకు ప్రధాన కారణం.. మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు మాత్రమే. గుండె జబ్బులు కేవలం వృద్ధుల్లోనే వస్తాయని మీరు భావిస్తే పప్పులో కాలేసినట్లే. ఎందుకంటే ఇటీవల కాలంలో గుండెజబ్బులు యువతలో కూడా అధికమయ్యాయని ఓ సర్వే స్పష్టం చేసింది.

ఎక్కువ ఆల్కహాల్ తీసుకోవడం, స్మోకింగ్ చేయడం రెండూ కూడా గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచేవి. సిగరేట్లు, ఆల్కహాల్ రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. తద్వారా బరువు కూడా పెరుగుతారు. అందుకే వీటికి దూరంగా ఉండటమే మేలు అని వైద్యులు సూచిస్తున్నారు.

ప్రస్తుతం మనుషుల జీవనశైలిలో కూడా మార్పు వచ్చింది. బయటకు వెళ్లకుండా చాలామంది ఇళ్లల్లోనే ఉంటున్నారు. దీని కారణంగా శారీరక శ్రమ కూడా తగ్గింది. ఈ క్రమంలో ఒకే చోట కొన్ని గంటలు పనిచేయడం, జంక్ ఫుడ్ తీసుకోవడం కూడా ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతోందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో గుండె జబ్బుల బారిన పడకుండా జీవన, ఆహార శైలిని మార్చుకొని.. కొన్ని పద్ధతులను పాటిస్తే ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. గుండెనొప్పి ఎప్పుడు వస్తుందో గుర్తించడం చాలా కష్టం. కానీ కొన్ని నియమాలను పాటిస్తే తప్పకుండా ప్రమాదం తగ్గుతుంది.

**యాక్టివ్‌గా..**

దీర్ఘకాలం పాటు ఏ వ్యాధుల లేని జీవితాన్ని గడపడానికి యాక్టివ్‌గా ఉండాలి. అంటే ఖరీదైన జిమ్‌లకు వెళ్లడం కాదు. రోజులో ఎక్కువ సమయం ఇంటి పనిలో నిమగ్నమై ఉన్నా.. నడక కోసం కాస్త సమయాన్ని కేటాయించాలి. ఎప్పుడూ స్థిరంగా ఉండకుండా.. ఎప్పుడూ కదులుతూ ఏదో ఒక యాక్టివిటీ చేస్తూ ఉండాలి. ఈ వ్యాయామాలు గుండె కండరాలను బలోపేతం చేస్తాయి.

మన జీవనశైలి కూడా అనేక రకాల వ్యాధుల బారిన పడేలా చేస్తుంది. అందుకే ఆరోగ్యకరమైన హృదయం కోసం.. రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. శారీరక శ్రమ లేకపోవడం వల్ల అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయంతోపాటు గుండె జబ్బులు పెరుగుతాయి. అందువల్ల తొలుత ఆహారంలో మార్పులు చేసుకోవడం మంచిది. సమతూల్యమైన న్యూట్రియెంట్స్ ఉండే ఆహారం తీసుకోవడం వల్ల గుండె సంబంధిత వ్యాధులకు చెక్ పెడతాయి. శరీరంలో బీపీ, కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్ పెరగడంతో గుండె పనితీరుపై ప్రభావం పడుతుంది. రానురాను గుండెపోటుకు దారితీస్తుంది. ఆహారంలో న్యూట్రిషన్ ఫుడ్, విటమిన్స్, మినరల్స్ ఉన్న డైట్‌ను తీసుకోవాలి. రీఫైన్డ్ ఆహార పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోకూడదు.

**అధిక రక్తపోటును కంట్రోల్..**

హై బీపీ గుండె పనితీరును డ్యామేజ్ చేస్తుంది. నిరంతరం అధిక రక్తపోటు ధమనులను తక్కువ సాగేలా చేయడం ద్వారా దెబ్బతింటుంది. ఇది గుండెకు ఆక్సిజన్ ప్రవాహాన్ని తగ్గిస్తుంది. తక్కువ రక్తపోటు కూడా గుండెపోటుకు దారితీస్తుంది. అందుకే క్రమం తప్పకుండా హృదయ స్పందన రేటును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి, దాన్ని స్థిరంగా ఉంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

డయాబెటిస్‌ను అదుపులో..

హై బీపీ వల్ల డయాబెటిక్ గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుంది. డయాబెటిస్ గుండె నాళాలను పాడు చేస్తుంది. 68 శాతం.. 65 కంటే ఎక్కువ వయస్సు డయాబెటిక్ రోగులు గుండెనొప్పితోనే చనిపోతున్నారని నివేదికలు తెలుపుతున్నాయి. నెలలో రెండుమార్లు షుగర్ పరీక్ష చేసుకోవాలి.

ఊపిరితిత్తులు, పక్కటెముకల మధ్య ఉండే గుండె, మన పిడికిలి పరిమాణంలో ఉంటుంది. అది 300%--%450 గ్రాముల బరువు వరకు ఉంటుంది. గుండె ద్వారా పంప్ చేసిన రక్తం మన శరీరానికి పని చేయడానికి అవసరమయ్యే ఆక్సిజన్, పోషకాలను అందిస్తుంది. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కరోనరీ ఆర్టరీలు బ్లాక్ అవుతే అప్పుడు ఒక వ్యక్తికి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఫలకాలలో కొవ్వు ఏర్పడటం వల్ల కాలక్రమేణా ఇది పెరుగుతూ ఉంటుంది. ధమనులు ఇరుకుగా మారి గుండె, శరీరంలోని ఇతర భాగాలకు రక్తాన్ని పంపడం కష్టతరం అవుతుంది. దీన్ని నివారించడానికి జీవనశైలిలో మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది.

**కొలెస్టరాల్‌ను కంట్రోల్..**

కొలెస్ట్రాల్ కొంత భాగం కొవ్వు, ప్రోటీన్ నుంచి తయారైన లిపిడ్. ఆరోగ్యకరమైన కణాలకు, శరీరానికి వెచ్చగా ఉండటానికి ఇది అవసరం. కానీ, అధిక చెడు కొలెస్ట్రాల్ ధమనుల్లో జమ చేస్తాయి. దీంతో గుండెకు ఒత్తిడి పెరుగుతుంది. ఇది గుండెపోటుకు దారితీస్తుంది.

## అత్తి పండు.. ఆరోగ్యం మెండు..



అత్తి పండ్లలో (అంజీర పండ్లు) ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. వాటిని తాజాగా లేదా ఎండబెట్టి లేదా ఇతర రూపాల్లో కూడా తినవచ్చు. వీటిలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. అలాగే ఆరోగ్యకరమైన పేగు వ్యవస్థను ప్రోత్సహిస్తుంది. వీటిలో విటమిన్లు ఎ, బి, కె, అలాగే పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా అధికంగా ఉంటాయి.

**జీర్ణ ఆరోగ్యం :** వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల జీర్ణక్రియకు సహాయ పడు తుంది. మలబద్ధకాన్ని నివారి స్తుంది. వీటిలో ప్రీబయోటిక్స్ కూడా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తాయి.

**గుండె ఆరోగ్యం :** ఈ పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియం త్రించ దానికి అలాగే గుండె ఆరోగ్యాన్ని ప్రోత్స హించడానికి సహాయపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల మంటను తగ్గించ దానికి, గుండె జబ్బుల నుండి రక్షించడానికి సహాయపడతాయి.




**ఎముకల ఆరోగ్యం :** ఈ పండ్లు కాల్షి యానికి మంచి మూలం. వీటిలో ఉండే విటమిన్ కె ఎముక జీవక్రియలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇంకా బోలు ఎ ముకల వ్యాధిని నివారించడంలో సహాయపడుతుంది.

బరువు నిర్వహణ : అత్తి పండ్లు తక్కువ కేలరీలు, పోషకాలు అధికంగా ఉండే ఆహారం.

**గర్భిణీలకు ఆరోగ్య ప్రయోజనాలు :** గర్భిణీలు అంజీర పండ్లను తినడం ద్వారా అనేక ప్రయోజనాలను పొందవచ్చు. పిండం అభివృద్ధికి చాలా అవసరమైన ఫోలేట్ ఈ పండ్లలో లభిస్తుంది.

పుట్టుకతో వచ్చే లోపాలను నివారించడంలో సహాయ పడుతుంది. అత్తి పండ్లలోని ఐరన్ గర్భధారణ సమయంలో రక్తహీనతను నివారిం చడంలో కూడా సహాయ పడుతుంది. శిశువు ఎముకలు, దంతాల అభివృద్ధికి ఎంతగానో సహాయపడుతుంది.

## పొద్దు తిరిగే ఆరోగ్యం



పోషకాల్లో పొద్దు తిరుగుడు విత్తనాల తీరే వేరు. మిగతా వాటితో పోలిస్తే విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు వీటిల్లో మరింత ఎక్కువ. ఇవి థైరాయిడ్ సక్రమంగా పని చేయటానికీ తోడ్పడతాయి. పొద్దు తిరుగుడు పలుకుల్లో విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్ల వంటి యాంటీఆక్సిడెంట్లు దండిగా ఉంటాయి. ఇవి విశృంఖల కణాలను అడ్డుకోవటం ద్వారా క్యాన్సర్ల నివారణకు దోహదం చేస్తాయి. వీటిల్లోని లినోలిక్ ఆమ్లం క్యాన్సర్ నిరోధక కొవ్వు ఆమ్లంగా పనిచేస్తున్నట్టు అధ్యయనాల్లో తేలింది. నువ్వులు, వేరశనగలు, అవిసె గింజలతో పోలిస్తే పొద్దు తిరు గుడు విత్తనాల్లో ఈ ఆమ్లం మోతాదు చాలా అధికం. వీటిల్లోని విటమిన్ ఇ క్యాన్సర్ నిరోధకంగానే కాదు, కణస్థాయిలో వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) తగ్గటానికీ తోడ్పడుతుంది. ఇలా గుండె జబ్బు నివారణకూ సాయం చేస్తుంది. పైగా చెడ్డ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ల మోతాదులనూ తగ్గిస్తుంది. ఫైటోస్టెరాల్స్ అనే రసా యనాలు అదనపు కొవ్వును శరీరం గ్రహించుకోకుండా నిలువరిస్తాయి. ఇవీ గుండెకు మేలు చేసేవే. థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయటానికి అయోడిన్, సెలీనియం తగినంత అవ సరం. ఒక కప్పు పొద్దు తిరుగుడు పలుకులతో 24 మైక్రో గ్రాముల సెలీనియం అందుతుంది. ఇది రోజుకు అవసరమైన మోతాదులో సుమారు 34 శాతానికి సమానం. కప్పు పొద్దు తిరుగుడు విత్తనాలతో 150 మి.గ్రా మెగ్నీషియం, 0.5 మి.గ్రా పాంటోథెనిక్ ఆమ్లం లభిస్తాయి. ఇవి కండరాలు పట్టేయకుండా చూస్తాయి.

## ఏ ఉప్పు మంచిది!



ఇప్పుడు మార్కెట్లో రకరకాల ఉప్పులు అందుబాట్లో ఉన్నాయి. ఆహార పదార్థాల రుచికి ఉప్పు ఎంతో ఉపకరిస్తుంది. మరి ఏ ఉప్పు మంచిదో? ఎందులో ఏయే పోషకాలు ఉన్నాయో ఎంతమందికి తెలుసు? వంటల్లో నిత్యం వాడే సాల్ట్‌ను జాగ్రత్తగా ఎంపిక చేసు కుని పరిమిత మోతాదులో తీసుకుంటే వాటి లోని పోషకాలు ప్రయోజనకరంగా అందు కోవొచ్చు. ఉప్పు కేవలం రుచి కోసమే కాదుబీ అది మన ఆరోగ్యానికి అత్యవసరమే కాక ఎన్నో శారీరక విధులను నిర్వర్తించేందుకు దోహద పడుతుంది. న్యూట్రిషనిస్ట్ అంజలి ముఖర్జీ సరైన సాల్ట్ ఎంపికపై సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేశారు. అది మీ కోసం..

సెల్టిక్ సాల్ట్ : సెల్టిక్ సాల్ట్‌లో రెగ్యులర్ సాల్ట్‌తో పోలిస్తే సోడియం తక్కువగా ఉంటుంది. అయితే పింక్ సాల్ట్, కోషర్ సాల్ట్ కంటే సోడియం కొంచెం అధికంగా ఉంటుంది.

బ్లాక్ సాల్ట్ : బ్లాక్ సాల్ట్‌లో టేబుల్ సాల్ట్ కంటే సోడియం తక్కువగా ఉంటుంది. కడుపుబ్బరం, అజీర్తి, కడుపునొప్పి, వికారం, గుండెల్లో మంట వంటి సమస్యలతో బాధ పడేవారు బ్లాక్ సాల్ట్ వాడితే మేలు. ఇందులో పొటాషియం, మెగ్నీ షియం, క్యాల్షియం, జింక్ వంటి మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి.

కోషర్ సాల్ట్ : ఈ సాల్ట్ తక్కువ రిఫైన్డ్ కావడంతో సాల్టీ టేస్ట్ తక్కువగా ఉంటుంది. ఇందులో అయొడిన్ తక్కువగా ఉండటంతో పాటు రెగ్యులర్ టేబుల్ సాల్ట్‌తో పోలిస్తే సోడియం కంటెంట్ తక్కువ.

లో సోడియం సాల్ట్ : ఈ వెరైటీ సాల్ట్‌లో సోడియం తక్కువగా, పొటా షియం అధికంగా ఉంటుంది. అధిక రక్త పోటుతో బాధపడేవారు, ఉప్పు తక్కువగా తినాలనుకునే వారు ఈ సాల్ట్‌ను ట్రై చేయవచ్చు.

పింక్ సాల్ట్ : పోషకాలు అధికంగా ఉండే పింక్ సాల్ట్ తరచూ తీసుకోవడం ద్వారా రక్త సరఫరా మెరుగవడంతో పాటు కండరాల నొప్పులను తగ్గే అవకాశం ఉంది. కణాల్లో పీహెచ్ లెవెల్స్‌ను బ్యాలెన్స్ చేస్తుంది.

రెగ్యులర్ సాల్ట్ : మనం దైనందిన జీవితంలో అధికంగా ఉపయోగించే వైట్ సాల్ట్‌లో అయొడిన్ అధికంగా ఉంటుంది. అయితే దీన్ని తక్కువ మోతాదులో తీసుకోవడం మేలు. ఈ సాల్ట్‌ను ఓ వ్యక్తి రోజుకు 5 గ్రాములకు మించి తీసుకోరాదు.

గళ్లుప్పు : పోషకాలు మెండుగా ఉండే గళు ్లప్పుని కూడా ఇప్పుడు చాలామంది విని యోగిస్తున్నారు. అయితే ఈ సాల్ట్ నీటిలో అంత సులభంగా కరగదు. 'మార్కెట్‌లో ఎన్నో రకాల సాల్ట్‌లు అందు బాటులో ఉన్నా, ఆయా సాల్ట్స్‌లో ఉండే పదార్థా లకు అనుగుణంగా తమకు అనువైన సాల్ట్స్‌ను ఎంపిక చేసుకోవాలి. అవసరాలకు తగినట్టుగా ఆయా సాల్ట్స్‌ను మిక్స్ చేసుకోవచ్చు. హృద్రోగాలు, అధిక రక్తపోటుతో బాధపడేవారు పింక్ సాల్ట్ వాడితే మేల'ని అంజలీ ముఖర్జీ చెబుతున్నారు.


# జాతి కోసం రాజకీయ నాయకులు మారమని అంబేద్కర్ సాక్షిగా "తెలుగు శక్తి" మనవి

- జాతిని తాకట్టు పెట్టి పదవులు తెచ్చుకునే నాయకులు కాదు..
- జాతి కోసం పదవులను తృణప్రాయంగా వదులుకునే నిజాయితీ గల నాయకులు కావాలి
- దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు
- అంటరానితనం నిర్మూలనకు మరియు సమానత్వం కోసం కృషి
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ (బివిఆర్)



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 నేటి మనదేశమ్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ (బివిఆర్) మంగళవారం ఉదయం విశాఖపట్నంలో ఎల్ఐసి బిల్డింగ్ దగ్గర ఆయన విగ్రహానికి పూలుమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బివిఆర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి, సంఘ సంస్కర్త మరియు దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు. మహర్ కుటుంబంలో జన్మించి, చిన్నతనంలో కుల వివక్షను ఎదుర్కొన్న ఆయన, అపారమైన మేధస్సుతో ఉన్నత విద్యను అభ్యసించారు. స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా, అంటరానితనం నిర్మూలనకు మరియు సమానత్వం కోసం కృషి చేశారు. జాతిని తాకట్టు పెట్టి పదవులు తెచ్చుకునే నాయకులు కాదు మనకు కావాల్సింది జాతి కోసం పదవులను తృణప్రాయంగా వదులుకునే నిజాయితీ గల నాయకులు కావాలి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకునే వారని ఇప్పటికైనా జాతి కోసం రాజకీయ నాయకులు మారమని అంబేద్కర్ సాక్షిగా తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పప్పూరు నికుంజ్, ఫిలిం డైరెక్టర్ వి.వంశీ బాబు, ప్రొఫెసర్ పెంటకోట త్రినాధరావు, కంఠంనేని కృష్ణ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా పండుగలా జరిగిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**అనంతగిరి, ఏప్రిల్ 14 నేటి మనదేశమ్ :** మండలంలో నేటి ఏజెన్సీ ముఖద్వారం కాశీపట్నం పంచాయతీలో కాశీ పట్నం గ్రామంలో అంబేద్కర్,135జయంతి కార్యక్రమం లో బాగంగా అంబేద్కర్ విగ్రహానికి సచివాలయ సిబ్బంది మరియు నాయకులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈకార్యక్రమంలో వ్యక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను మనం పాటించినప్పుడే వారికిచ్చే నిజమైన నివాళులు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జనపరెడ్డి లక్ష్మి,సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ ఆఫీసర్ నాయుడు, అనంతగిరి మండల తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు మజ్జి భీమ రాజు, క్లస్టర్ ఇన్ చార్జి బిడ్డా మహేష్, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గుజ్జెల సన్యాశి దేవుడు పంచాలసన్నిబాబు తదితరులు పాల్గొన్నారు,

## మండల కేంద్రం ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**కొయ్యూరు, ఏప్రిల్ 14 నేటి మనదేశమ్ :** మండల కేంద్రం ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిసిసి చైర్మన్ ఎం వి వి ఎస్ ప్రసాద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా అందరికీ తెలిసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప ఆర్థిక వేత కూడా అన్నారు. అలాంటి మహనీయుడు జయంతి వేడుకలను జరుపుకోవడం మనందరి అదృష్టం ఉన్నారు. సిపిఎం పార్టీ నాయకులు సూరిబాబు మాట్లాడుతూ, అణ గారిన, వర్గాల హక్కుల సాధన కోసం, జీవితాంతం పోరాడిన అంబేద్కర్, సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ కోసం నిరంతరం కృషి చేశారని ఆయన కొనియాడారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పీట సింహాచలం, పలువు ఉపాధ్యాయులు, నర్సి పాపారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు బకీర్ ఖాన్, బాసి, బూరుగులయ్య, తో పాటు పలువురు అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**నరసన్నపేట, ఏప్రిల్ 14 నేటి మనదేశమ్ :** నరసన్నపేటలో మంగళవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కొనియాడారు. స్థానిక లక్ష్మీ టాకీస్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. పెద్ద సంఖ్యలో తెదేపా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వినతుల పరిష్కారానికి కృషి



**విజయనగరం, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్ బాలస్వామి అన్నారు. సోమవారం నగర ప్రజలు నుంచి వినతులు స్వీకరించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి వినతులు వచ్చాయి. వాటిని స్వీకరించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి తగు చొరవ చూపాలని ఆయా విభాగాల అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలను చేపడుతున్నామన్నారు. ప్రజలు కూడా తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఎండలు తీవ్రతరమ వుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలినగరంలో పారిశుధ్య పరంగా ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని సిబ్బందికి, సచివాలయ కార్య దర్శులకు సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు సూచించారు. సోమవారం నగరంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. పారిశుధ్యపరంగా సిబ్బంది పనితీరును గమనించారు. హాజరు పట్టికను పరిశీలించారు.

## 49 కిలోల గంజాయి స్వాధీనం



**విజయనగరం, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** : ఒడిశా నుంచి బెంగళూరుకు తరలిస్తున్న 49.14 కిలోల గంజాయిని వన్‌టౌన్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. నలుగురిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పి ఎ.ఆర్.దామోదర్ వివరాలను వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం..నగరంలోని గూడ్స్‌షెడ్ రోడ్డులో మహిళతో సహా నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లుగా వన్‌టౌన్, టాస్క్‌ఫోర్సు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు రైడ్ చేసి, నిందితులను అదుపులోకి తీసుకొని, వారి బ్యాగులను తనిఖీ చేశారు. 40 ప్యాకెట్లలో 49.147 కిలోల గంజాయి గుర్తించారు. రెండు సెల్‌ఫోన్లు, రూ.650 నగదును సీజ్ చేశారు. నిందితులు కర్ణాటకకు చెందిన వరుణ్ కుమార్ మణి, నిషా బైరపురా హరీష్, ప్రదీప్ సురేష్, అభిలాష్ రవిరావుగా గుర్తించారు. ఇందులో వరుణ్‌కుమార్ మణి, నిషా బైరిపురా హరీష్ దంపతులు. ఒడిశాలోని రాయగడ నుంచి గంజాయి తీసుకొస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. గంజాయిని సీజ్ చేయడంలో క్రియాశీలకంగా పని చేసిన వన్‌టౌన్ సిఐ ఆర్.వి.ఆర్.కె.చౌదరి, ప్రొబేషనరీ ఎస్ఐ జి. కమల భార్గవ్ , ఇతర పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పి అభినందించారు.

## గిరిజనుల నిరసన



**శృంగవరపుకోట :** పంచాయతీ పరిధిలోని గిరిశిఖర గ్రామం రేగపుణ్యగిరికి రోడ్డు పనులు పూర్తిచేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన గిరిజనులు సోమవారం ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తొలుత వంటావార్పు కార్యక్రమానికి సిద్ధమవగా, అనుమతులు తీసుకోలేదని పోలీసులు అంగీకరించలేదు. దీంతో గిరిజనులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు మాట్లాడుతూ ఆదివాసీల నివాస ప్రాంతానికి సుమారు రూ.4.50 కోట్లతో తారురోడ్డు మంజూరైనా, నిర్మాణ పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్ జాప్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రోడ్డు నిర్మాణానికి ఆటంకాలను తొలగించి, ఆగిన రోడ్డు పనులు వేగవంతం చేయాలని పలు దఫాలుగా కలెక్టర్, ఎంపిడిఒలకు వినతులు అందజేసి, నిరసనలు చేపట్టామని తెలిపారు. గత వారం ధర్నా చేపడితే జిల్లా, మండల అధికారులు స్పందించి వారం రోజులు సమయం అడిగారని, శనివారం నుంచి పని ప్రారంభిస్తామని హామీ ఇచ్చి విస్మరించారని తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించాలని, లేకుంటే ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు నిరసన వద్దకు వచ్చారు. బుధవారం నుంచి పనులు ప్రారంభిస్తామని, భారీ వాహనాలను తెప్పించి తొందరగా పని అయ్యేటట్టు చూస్తామని హామీనిచ్చారు.

# అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం




**నరసాపురం, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** స్థానిక అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె.భాస్కర్ రామమ్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ వారం రోజుల పాటు ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించినట్లు వివరించారు. సురక్షిత పాఠశాలలు, సురక్షిత ఆసుపత్రులు, అగ్ని భద్రతపై స్పృహ ఉన్న సమాజం - మంటల నివారణకు కలిసి పనిచేస్తాయి అనే నినాదంతో ఈ కార్యక్రమాలు సాగుతాయని ఆయన పేర్కొన్నారు. వారోత్స వాల్లో భాగంగా పాఠ శాలలు, కళాశాలలు, సినిమా థియేటర్లు, పెట్రోల్ బంకులు, రద్దీగా ఉండే బహిరంగ ప్రదేశాల్లో 'మాక్ డ్రిల్స్' నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రమాదవశాత్తూ మంటలు అంటుకున్నప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాన్ని ఎలా నివారించాలి, గ్యాస్ లీకేజీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిమాపక యంత్రాలను ఎలా ఉపయోగించాలో ప్రజలకు ప్రత్యక్షంగా చూపిస్తామని భాస్కర్ రామమ్ చెప్పారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువని, ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని సూచించారు.

## టిడ్కో గృహ రుణాలు రద్దు చేయాలని ధర్నా




**సామర్లకోట, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం టిట్కో గృహ రుణాలు రద్దు చేయాలని టిడ్కో గృహాల రుణాలు రద్దు చేయాలని స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని జగ్గమ్మగారి పేటలో 500 టిడ్కో గృహ సముదాయాలు ఉన్నాయని తెలిపారు. గత వైసిపి హయాంలో నిర్మించిన ఈ గృహాలు ఆనాడు లబ్ధిదారులకు ౦౦1గా నిర్మిస్తామని చెప్పి తరువాత దాన్ని ౦౦3గా మార్పు చేశారు. ఒక్కొక్క ప్లాట్‌కు రూ.7 లక్షల విలువ నిర్ణయించారు. దీనిలో రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్షా 50 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.లక్షా 50 సబ్సిడీ మొత్తం రూ.3 లక్షలుగా నిర్ణయించారన్నారు. లబ్ధిదారుల నుంచి అడ్వాన్సుగా రూ.లక్ష తీసుకున్నారని ఇక మిగిలిన రూ.3 లక్షల రుణం ప్రతి నెలా బ్యాంకులో చెల్లించమని చెప్పారన్నారు. కానీ వాస్తవంలో చూస్తే నెలకు రూ.4000 చొప్పున 20 ఏళ్లు చెల్లించాలని చెప్తున్నారన్నారు. ఇలా చూస్తే ఈ మొత్తం సుమారు రూ.10 లక్షలు అవుతుందని, ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాల్సిన ఇళ్లకు రూ.3 లక్షలు రుణం అని చెప్పి, రూ.10 లక్షలు వసూలు చేయడం వల్ల తీవ్రమైన రుణభారం అవుతుందని తెలిపారు. టిడ్కో లబ్ధిదారులకు డ్వాక్రా రుణాలు వచ్చిన సరే వారికి ఇవ్వకుండా బ్యాంకులు జమ చేసుకుంటు న్నాయని, తల్లికి వందనం సొమ్ములు కూడా దీనికి జమ చేసుకుంటున్నారని, బంగారంపై తీసుకున్న రుణాల సొమ్మును కూడా జమ వేసుకుంటు న్నారని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల సొమ్మును లబ్ధిదారులకు చెందకుండా బ్యాంకులు ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల మాదిరిగా దోచేస్తున్నాయన్నారు.

ఎన్నికల ప్రచార సమయంలో సిఎం చంద్రబాబు రుణాలు చెల్లించవద్దని, రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటివరకు ఎటువంటి ప్రకటనా చేయలేదని చెప్పారు. కాబట్టి తక్షణమే ప్రజలకు రుణ భారంగా ఉన్న గృహ రుణాలను రద్దు చేసి, ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కె.పద్మజకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.వరలక్ష్మి, కె.వెంకటలక్ష్మి, పి.లక్ష్మి, ఎన్.శాంత లీల, వై.శ్రీదేవి, డి.మహేశ్వరి, ఎ.దుర్గ లక్ష్మి, సిపిఎం నాయకులు కరణం గోవిందరాజు, బాలం సత్తిబాబు, కరణం సత్యనారాయణ, తుంపాల శ్రీను, కరణం ఏడుకొండలు, కరణం రామకృష్ణ, ప్రవీణ్, చరణ్ పాల్గొన్నారు.

## అగ్నిమాపక వాహనాన్ని ప్రారంభించిన మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె (నంద్యాల( ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వాహనాన్ని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి మంగళ వారం ప్రారంభించారు. బనగానపల్లె నియోజక వర్గ ప్రజల రక్షణ కోసం అత్యాధునిక సాంకేతికతతో కూడిన కొత్త అగ్నిమాపక వాహనాన్ని జెండా ఊపి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు.

విపత్తుల సమయంలో సత్వర స్పందన, ప్రజలకు రక్షణ కోసం, అగ్ని మాపక శాఖను బలోపేతం చేసేందుకు నూతన వాహనాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అత్యాశకు పోతే అయిదు లక్షలు వచ్చింది



రాను రాను రీ రిలీజులు చాలా రిస్కీ వ్యవహారాలుగా మారిపోతున్నాయి. ఏది వర్కౌట్ అవుతుందో ఏది పోతుందో ముందే పసిగట్టడంలో డిస్ట్రిబ్యూటర్లు విఫలమవుతున్నారు. అలాంటిదే ఒకటి మలయాళంలో జరిగింది. ఫ్యామిలీ క్రైమ్ థ్రిల్లర్ అనే కొత్త జానర్ ని పరిచయం చేసి కోట్ల వసూళ్లు ఎలా కొల్లగొట్టవచ్చో నిరూపించిన బ్లాక్ బస్టర్ గా దృశ్యం ఎంత చరిత్ర సృష్టించిందో తెలిసిందే. 2013లో రిలీజైన ఈ క్లాసిక్ ని తెలుగులో వెంకటేష్, హిందీలో అజయ్ దేవగన్ రీమేక్ చేసుకున్న సంగతి తెలిసిందే. కొంత గ్యాప్ తర్వాత దృశ్యం 2 కరోనా పరిస్థితుల వల్ల 2021లో నేరుగా ఓటిటిలో రిలీజయ్యింది. తెలుగులో కూడా డిజిటల్ బాట పట్టింది. త్వరలో దృశ్యం 3 రిలీజ్ కు రెడీ అవుతున్న నేపథ్యంలో రెండో భాగాన్ని థియేటర్ రిలీజ్ చేసి కాసింత డబ్బులు చేసుకుందామని ప్లాన్ చేసుకున్న మలయాళ నిర్మాతలకు షాక్ కొట్టింది. ఏప్రిల్ 10 విడుదల చేస్తే అయిదు లక్షల కంటే తక్కువ వసూళ్లు వచ్చాయని మల్లువుడ్ టాక్. అంటే పబ్లిసిటీ ఖర్చులు, డిస్ట్రిబ్యూషన్ వ్యయం కూడా వెనక్కు రాలేదు. అయినా క్రైమ్ థ్రిల్లర్స్ లో సెలెబ్రేట్ చేసుకునే అంశాలు తక్కువగా ఉంటాయి. సస్పెన్స్ తెలిసిపోయి ఉంటుంది కాబట్టి మరోసారి దాన్ని ఎంజాయ్ చేయలేరు. అందులోనూ పాటలు, ఫైట్లు లేని దృశ్యం లాంటివి మళ్ళీ థియేటర్లో చూడాలని జనాలు కోరుకోరు. అందుకే వెంకటేష్ అభిమానులు అప్పట్లో ఒత్తిడి చేసినా సురేష్ బాబు చలించకుండా దృశ్యం 2ని డైరెక్ట్ ఓటిటికి ఇచ్చారు. నారప్ప కూడా డిజిటల్ స్ట్రీమింగ్ అయ్యాక లిమిటెడ్ థియేటర్లలో రిలీజ్ చేశారు. దీని సంగతలా ఉంచితే ఇరాన్ లో యుద్ధ వాతావరణం దృష్ట్యా దృశ్యం 3 విడుదల వాయిదా పడింది. మేలో ప్లాన్ చేస్తున్నారు. హిందీ వెర్షన్ వేరే కథతో రూపొందుతుండగా తెలుగులో చేసేందుకు వెంకటేష్ అంత సుముఖత చూపించలేదని ఇన్ సైడ్ టాక్. ఆదర్శ కుటుంబం, అనిల్ రావిపూడి సినిమాలతో బిజీగా ఉన్న వెంకీ డిసెంబర్ దాకా దొరికేలా లేరు. ఆలోగా దృశ్యం 3 మలయాళం, హిందీ తాలూకా ట్విస్టులు అన్నీ ఓపెన్ అయిపోతాయి. సో తెలుగులో తీస్తారో లేదో చూడాలి.

## నానిని టార్గెట్ చేయడం రైటేనా



సెలబ్రిటీలు ఏదైనా విషయం గురించి స్పందిస్తే చాలు దాన్ని చిలవలు పలవలు చేయడానికో టీమ్ సోషల్ మీడియాలో రెడీగా ఉంటుంది. తాజాగా డెకాయిట్ ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ న్యాచురల్ స్టార్ నానితో కలిసి ఒక వీడియో ఇంటర్వ్యూ చేశాడు. తాను నిర్మించిన హిట్ 2 హీరో, హిట్ 3లో క్యామియో చేసిన శేష్ అంటే నానికి ప్రత్యేకమైన బంధం ఉండటంలో ఆశ్చర్యం లేదు. అందుకే ప్యారడైజ్ లో బిజీగా ఉన్నప్పటికీ అడివి శేష్ కోసం సమయం కేటాయించాడు. ఇందులో భాగంగా నాని అన్నమాటలు జనాలకు రకరకాల అర్థాల్లో వెళ్లిపోయాయి. డెకాయిట్ చూశాక ఒక ప్రేక్షకుడిగా తాను గౌరవింపబడ్డ ఫీలింగ్ కలిగిందని, ఈ మధ్య కొందరు మేకర్స్ ఆడియన్స్ ని తక్కువగా చూస్తూ మీకిదే ఎక్కువనే తరహాలో ప్రవర్తిస్తున్నారని చిన్న చురక వేశాడు. ఆయన అన్నది ఫలానా నిర్మాతనేనని కొందరు ట్వీట్లు చేయడం మొదలుపెట్టారు. అయితే అదే ప్రొడ్యూసర్ తో నాని ఒక కల్ట్ క్లాసిక్ చేసిన విషయాన్ని వాళ్ళు తెలిగ్గా మర్చిపోతున్నారు. అంతే కాదు మేజర్, గూఢచారి కంటే డెకాయిట్ చాలా బాగుందని నాని పెద్ద స్టేట్ మెంట్ ఇచ్చాడు. ఇది నిజమా కాదానేది పక్కనపెడితే స్నేహ ధర్మం, అందులోనూ సాటి హీరో ఎంతో కష్టపడి ఇంత పెద్ద సినిమా చేసినప్పుడు పొగడ్తల మీటర్ కాస్త పైనే ఉంటుంది. అంతెందుకు ఇది అందరూ చేసే పనే. బైకర్ మీద ఇంతకన్నా గొప్పగా వారం రోజులకు పైగానే ఎందరో పొగడ్తల వర్షం కురిపించారు. కానీ ఇంకా బ్రేక్ ఈవెన్ చేరుకోవడానికి కష్టపడుతోంది. సో నాని అన్నాడని లేక అనలేదని డెకాయిట్ కలెక్షన్లు పెరగడం తరగడం ఉండదు. జనాలు చాలా తెలివైన వాళ్ళు. గుడ్డిగా థియేటర్లకు వెళ్లే పరిస్థితిలో లేరు. కాకపోతే అడివి శేష్ ఏర్పరుచుకున్న నమ్మకం డెకాయిట్ కొచ్చిన మిక్స్ టాక్ తట్టుకునేలా చేసి మంచి ఓపెనింగ్స్ తెచ్చింది. థియేటర్ లెక్కల్లో సూపర్ హిట్ అవుతుందా లేదానేది ఇంకో అయిదారు రోజులు ఆగితే క్లారిటీ వస్తుంది. ఏది ఏమైనా నానిని కొందరు లక్ష్యంగా పెట్టుకోవడం మాత్రం ఊహించని వింత.

## కుస్తీ యోధుడిగా చరణ్... పెద్ద కథే



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కొత్త సినిమా 'పెద్ది'కి సంబంధించి ప్రతి ప్రోమో ఆకట్టుకుంది. చివరగా ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్ అందరూ అవాక్కయ్యేలా చేసింది. ఈ చిత్రంలో చరణ్ క్రికెటర్‌గా మాత్రమే కనిపించబోతున్నాడని అనుకుంటూ ఉంటే.. ఒక్కసారిగా కుస్తీ యోధుడి అవతారం ఎత్తి పెద్ద షాకిచ్చాడు. కుస్తీ యోధుడు అంటే కొన్ని రోజులు జిమ్‌లో కష్టపడి కాస్త కండలు పెంచి కనిపించడం కాదు. నెలల తరబడి శ్రమించి, నిజమైన రెజ్లర్ ఎలా ఉంటాడో అలాగే తయారయ్యాడు చరణ్. ఇంకా చెప్పాలంటే రియల్ రెజ్లర్లను మించిన బాడీతో కనిపించాడు అన్నా కూడా అతిశయోక్తి కాదు. ఐతే ఇందుకోసం జాతీయ స్థాయి రెజ్లింగ్ కోచ్‌ను పెట్టుకున్నాడట చరణ్. ఆ కోచ్.. బాలీవుడ్లో రెజ్లింగ్ నేపథ్యంలో వచ్చిన సుల్తాన్, దంగల్ చిత్రాలకు కూడా పని చేశాడట. రెజ్లర్ పాత్రకు సంబంధించిన మేకోవర్ కోసం ఆ కోచ్‌తో కలిసి ఐదు నెలల పాటు కష్టపడినట్లు చరణ్ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ఆ కోచ్ తనను బాగానే కష్టపెట్టాడని.. ఒక దశలో ఆ కష్టం తట్టుకోలేక "సర్‌జీ నేనేమీ రెజ్లింగ్ నేషనల్స్ కోసం వెళ్లట్లేదు" అని అన్నట్లు చరణ్ తెలిపాడు. ఐతే అంత శ్రమించడం మంచి ఫలితాన్నే ఇచ్చిందని, సినిమాలో ఈ ఎపిసోడ్ స్పెషల్‌గా ఉంటుందని చరణ్ అన్నాడు. ఇక తన కుటుంబం, పిల్లల గురించి కూడా చరణ్ ఈ ఇంటర్వ్యూలో మాట్లాడాడు. తాను ముగ్గురు పిల్లల తండ్రిని అని, వారి విషయంలో బాధ్యతతో వ్యవహరిస్తానని చరణ్ వ్యాఖ్యానించాడు. తన పిల్లలు రిచ్ కిడ్స్‌గా పెరగాలని అనుకోవట్లేదని.. వారికి కష్టం విలువ తెలియాలని.. అందుకోసం వారితో నేను కఠినమైన తండ్రిగానే వ్యవహరిస్తానని చరణ్ స్పష్టం చేశాడు. తన పిల్లలు ధైర్యంతో, సాహసవంతులుగా పెరగాలని కోరుకుంటున్నట్లు చరణ్ తెలిపాడు. తన ప్రపంచం కుటుంబం, పెంపుడు జంతువులే అని చరణ్ పేర్కొన్నాడు.




## మన నిర్మాతలకు గట్స్ ఎక్కువ బ్రో



ఎరుకేమో.. ఇండియాలోనే బిగ్గెస్ట్ ఫిలిం ఇండస్ట్రీల్లో ఒకటిగా పేరు. భారీ బడ్జెట్లు, రికార్డు బిజినెస్‌లు, కళ్లు చెదిరే పారితోషకాలు.. చివరికి చూస్తేనేమో వసూళ్లు అంతంతమాత్రం. సక్సెస్ రేట్ అంతకంతకూ తగ్గిపోతూ.. పది చిత్రాల్లో ఏడెనిమిది సినిమాలకు పెట్టిన డబ్బులు వెనక్కి రావడం కష్టమైపోతోంది. చాలా సినిమాలకు బడ్జెట్లు హద్దులు దాటిపోయి డెఫిషిట్లో రిలీజవుతున్న పరిస్థితి. అయినా సరే.. నిర్మాతలేమీ తగ్గట్లేదు. హీరోల మార్కెట్ పరిమితులు చూడకుండా.. భారీగా ఖర్చు పెట్టేస్తున్నారు. దర్శకుల భారీ విజన్‌కు దృశ్యరూపం ఇవ్వడానికి రాజీ లేని ప్రయత్నం చేస్తున్నారు. టాలీవుడ్లో లేటెస్ట్‌గా వచ్చిన 'భరతవర్ష' సినిమా టీజర్ చూస్తే.. మన హీరోల మీద నిర్మాతల నమ్మకం ఎలాంటిదో అర్థమవుతుంది. ఈ చిత్ర కథానాయకుడు గోపీచంద్ చివరగా ఎప్పుడు హిట్టు కొట్టాడో తన అభిమానులకు కూడా గుర్తుండకపోవచ్చు. ఎప్పుడో 2014లో వచ్చిన 'లౌక్యం' తర్వాత అతడికి నిఖార్సయిన హిట్ లేదు. ఆ తర్వాత జిల్, గౌతమ్ నంద, సీటీమార్ లాంటి విషయం ఉన్న సినిమాలు చేసినా.. అవి అంతిమంగా అతడికి ఆశించిన విజయాలు అందించలేదు. చివరి చిత్రం 'విశ్వం'తోనూ అతను నిరాశపరిచాడు. ఇలా పుష్కర కాలంగా హిట్టు లేని హీరో మీద నిర్మాత శ్రీనివాస చిట్టూరి భారీ బడ్జెట్ పెట్టి 'భరత వర్ష' తీస్తున్నాడు. ఇది 'ఘాజీ' దర్శకుడు సంకల్ప్ రెడ్డి రూపొందిస్తున్న చిత్రం. 'ఘాజి' తర్వాత అతను 'అంతరిక్షం' సినిమాతో షాక్ తిన్నాడు. ఈసారి గోపీచంద్‌తో ఒక భారీ ఈవెంట్ ఫిలిం ప్లాన్ చేశాడు సంకల్ప్. శతాబ్దాల కిందటి కథతో ఇది తెరకెక్కుతోంది. అప్పటి వాతావరణాన్ని తెరపైకి తీసుకురావడమే సవాలంటే.. అందులో యుద్ధాలకు తోడు భారీ ఎపిసోడ్లు చాలానే ఉండబోతాయని టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఈ రోజుల్లో ఇలాంటి సినిమా తీయాలంటే వంద కోట్లకు తక్కువ బడ్జెట్ కాదు. 'భరత వర్ష' బడ్జెట్ ఎంత అన్నది చెప్పలేదు కానీ.. గోపీచంద్ కెరీర్లోనే హైయెస్ట్ అని అర్థమవుతోంది. ఇన్ని ఫ్లాపుల తర్వాత కూడా గోపీని నమ్మి ఇంత భారీ సినిమా తీస్తున్న నిర్మాత గట్స్‌కు హ్యాట్సాఫ్ చెప్పాలి. ఇక సంకల్ప్ సైతం ఈసారి భారీ విజన్‌తోనే రెడీ అయినట్లున్నాడు. టైటిల్ గ్లింప్స్‌లో విజువల్స్ సహా అన్నీ గొప్పగా అనిపించాయి. అన్నీ కుదిరితే.. 'భరత వర్ష' టాలీవుడ్లో ఒక సెన్సేషన్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# బిజినెస్ న్యూస్



## గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి నిధుల ప్రవాహం.. ఏడాదిలో 6 రెట్లు జంప్




గతేడాదితో పోలిస్తే పసిడి ధర అమాంతం పెరగడంతో దీంట్లో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. పెద్ద మొత్తం పెట్టి భౌతిక బంగారం కొనలేని వారు.. చిన్న మొత్తంతో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెట్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్‌లు) కొనుగోలుకు మొగ్గు చూపుతున్న వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రూ.31,561 కోట్ల విలువైన పెట్టుబడులు తరలివచ్చాయి. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే ఈ మొత్తం ఆరు రెట్లు పెరగడం గమనార్హం. అంతకుముందు త్రైమాసికంలో రూ.23,132 కోట్లతో పోల్చినా గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి 36 శాతం మేర పెట్టుబడులు పెరగడం గమనార్హం. ఈ ఏడాది జనవరి నెలలో అత్యధికంగా రూ.24,040 కోట్లు గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రాగా.. ఫిబ్రవరిలో రూ.5,255 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మార్చి నెలలో ఈ మొత్తం తగ్గి రూ.2,266 కోట్లు మాత్రమే పెట్టుబడులు వచ్చినట్లు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ (యాంఫీ) డేటా వెల్లడించింది. ఈ ఏడాది ఆరంభంలో బంగారంలో బలమైన వృద్ధి తర్వాత ధరలు నార్మల్ అవడం, కొత్త కేటాయింపుల్లో కొంత తగ్గుదల వంటి కారణాలు మార్చిలో ప్రతిఫలించినట్లు అనలిస్టులు పేర్కొంటున్నారు. రిస్క్‌ను తట్టుకునే పెట్టుబడి సాధనంగా బంగారానికి పేరుండటం, పోర్ట్‌ఫోలియో రీబ్యాలెన్సింగ్, బంగారం ధరలు అసాధారణంగా పెరగడం వంటి కారణాలతో మిగిలిన నెలలతో పోలిస్తే జనవరిలో పెద్ద మొత్తంలో నిధులు రావడానికి కారణమయ్యాయని మార్నింగ్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియాలో సీనియర్ అనలిస్ట్ నేహాల్ మేశ్రమ్ వెల్లడించారు. మార్కెట్ ఒడుదొడుకులు ఉన్నా మార్చిలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి నిధుల ప్రవాహం కొనసాగడం సానుకూలాంశం అన్నారు. గోల్డ్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తుల విలువ మొత్తం గతేడాది రూ.58,888 కోట్లుగా ఉండగా.. ఏడాదిలో మూడు రెట్లు పెరిగి రూ.1.71 లక్షల కోట్లకు పెరిగింది.

## స్లిమ్ డిజైన్, బిగ్ బ్యాటరీతో రియల్‌మీ నార్జో 100 లైట్




చైనాకు చెందిన మొబైల్ తయారీ సంస్థ రియల్‌మీ నార్జో సిరీస్‌లో కొత్త ఫోన్ తీసుకొచ్చింది. నార్జో 100 లైనప్‌లో తొలి ఫోన్ నార్జో 100 లైట్ 5జీని మంగళవారం లాంచ్ చేసింది. 7000 ఎంఏహెచ్ బ్యాటరీతో స్లిమ్ డిజైన్‌లో, బడ్జెట్ ధరలో ఈ ఫోన్‌ను విడుదల చేసింది. సింగిల్ ఛార్జ్‌తో 10 గంటల పాటు వీడియో ప్లేబ్యాక్, 70 గంటల మ్యూజిక్ వినొచ్చని కంపెనీ చెబుతోంది. రియల్‌మీ నార్జో 100 లైట్ 6.8 అంగుళాల ఎల్‌సీడీ స్క్రీన్‌తో వస్తోంది. 144 రిఫ్రెష్ రేట్, 900 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో డిస్‌ప్లే పనిచేస్తుంది. ఆండ్రాయిడ్ 16తో పనిచేసే రియల్‌మీ యూఐ 7.0తో పని చేస్తుంది. ఐపీ 64 రేటింగ్ కలిగిఉంది. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్‌ను అమర్చారు. రియల్‌మీ ఎయిర్‌ఫ్లో వేపర్ ఛాంబర్ కూలింగ్ సిస్టమ్ అమర్చారు. కెమెరా విషయానికొస్తే.. ఇందులో 13 ఎంపీ ప్రధాన కెమెరాతో పాటు సెకండరీ కెమెరా కూడా ఇచ్చారు. ముందువైపు 5 ఎంపీ కెమెరా ఉంది. వాటర్‌డ్రాప్ స్టయిల్‌నాచ్ ఇచ్చారు. ఇందులోని 7000 ఎంఏహెచ్ బ్యాటరీ 15వా వైర్డ్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. 8.45 ఎంఎం మందం కలిగిన ఈ ఫోన్ బరువు 212 గ్రాములు. ఈ ఫోన్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. 4జీబీ 64జీబీ వేరియంట్ ధర రూ.13,499, 4జీబీ 128జీబీ వేరియంట్ ధర రూ.14,499, 6జీబీ 128జీబీ వేరియంట్ ధర రూ.16,499గా నిర్ణయించారు. ఏప్రిల్ 21 నుంచి అమెజాన్, రియల్‌మీ వెబ్‌సైట్లలో కొనుగోలు చేయొచ్చు.

## మెటాకు మరో సీఈఓ.. జుకర్‌బర్గ్‌కు పోటీగా వచ్చేదెవరో తెలుసా..?



మెటాకు మరో సీఈఓ రానున్నారు. జుకర్‌బర్గ్‌కు పోటీగా ఈ టెక్ సంస్థ (వీఘు)ను నడపనున్నారు. ఇంత సడన్‌గా మెటా ఈ మార్పునకు ఎందుకు సిద్ధమవుతోందని అనిపిస్తోంది కదా. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. మెటాకు మార్క్ జుకర్‌బర్గ్ (మ్షితీని బఉనివతీఏవతీస్త్ర) సీఈఓగా ఉన్నారు. శరవేగంగా అన్ని రంగాలకు విస్తరిస్తోన్న కృత్రిమ మేధ విస్తృత వినియోగంపై ఆయన ఆధ్వర్యంలోని సంస్థ ప్రధానంగా దృష్టిసారించింది. సెలబ్రిటీ ఇన్‌స్పైర్డ్ చాట్‌బాట్లపై ప్రయోగాలు చేసింది. అయితే ఇప్పుడు రియల్ టైమ్ కమ్యూనికేషన్ కోసం ఫొటోరియలిస్టిక్, 3డీ ఏఐ క్యారక్టర్స్ అభివృద్ధి చేసే పనిలో పడిందని అంతరాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా జుకర్‌బర్గ్ హావభావాలు, గొంతు, ఆయన ఇచ్చే ప్రకటనలను అనుకరించేలా ఏఐ జుకర్‌బర్గ్‌ను రూపొందించే పనిలో పడిందట. దాంతో పని ప్రదేశంలో ఆయన లేకపోయినా ఉద్యోగులకు ఆ లోటు తెలియకుండా ఉండేందుకే ఈ ఆలోచన చేస్తున్నారని తెలుస్తోంది. తన ఏఐ వర్షన్‌కు శిక్షణ, టెస్టింగ్ అంతా జుకర్‌బర్గే ఇస్తున్నారట. అందుకోసం వారానికి 5 నుంచి 10 గంటలు కేటాయిస్తున్నారని మీడియా కథనాలు వెల్లడించాయి. ఇదిగాక ఆయన 'సీఈఓ ఏజెంట్' ప్రాజెక్ట్ పైనా పని చేస్తున్నారు. సమాచారాన్ని వేగంగా సేకరించి, తనకు సపోర్ట్‌గా ఉండేందుకు ఈ ప్రాజెక్ట్‌ను తీర్చిదిద్దుతున్నారు. మెటా ఏఐ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే భారీస్థాయిలో పెట్టుబడులు పెట్టింది. ఓపెన్ ఏఐ, గూగుల్ వంటి పోటీ సంస్థలను దాటుకొని, పర్సనల్ సూపర్‌ఇంటెలిజెన్స్‌ను అందిస్తామని ప్రకటించింది. అలాగే ఓపెన్ సోర్స్ ఏజెంటిక్ సాఫ్ట్‌వేర్, కస్టమ్ బిల్ట్ ఆటోమేషన్ ఏజెంట్స్ వంటి ఏఐ టూల్స్‌ను వాడేలా ఉద్యోగులను మెటా ప్రోత్సహిస్తోంది. ప్రొడక్ట్ మేనేజర్ల ఏఐ నైపుణ్యాలను పరీక్షిస్తోంది. దాంతో ఉద్యోగ కోతలు ఉండొచ్చనే భయం వారిలో నెలకొంది. శిక్షణ, నైపుణ్యాల అభివృద్ధి కోసమే తాము టెస్టింగ్ చేస్తున్నామని, తొలగింపుల కోసం కాదని సంస్థ చెప్తోంది. కానీ.. ఇటీవల రియాల్టీ ల్యాబ్స్, సేల్స్, రిక్రూటింగ్, ఫేస్‌బుక్ విభాగాల నుంచి 700 మందికి పైగా ఉద్యోగులకు మెటా (వీఘు) ఉద్వాసన పలికినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.


## ఏఐకి శిక్షణ ఇస్తే.. గంటకు రూ.14వేలు




ఏఐలో సరికొత్త టూల్స్ అందించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలన్నీ పోటీ పడుతున్నాయి. ఆ టూల్స్‌ను ట్రైన్ చేయడం.. ఇప్పుడు సరికొత్త జాబ్ మార్కెట్‌ను సృష్టిస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఈ రంగంలోకి లింక్డిన అడుగు పెట్టాలనుకుంటోంది. అందులోభాగంగా 'ఏఐ లేబర్ మార్కెట్ ప్లేస్'ను పరీక్షిస్తోంది. దీని వేదికగా నిపుణులు.. ఏఐ టూల్స్‌ను మెరుగుపర్చి డబ్బు సంపాదించుకోవడానికి వీలు కలగనుంది. ప్రస్తుతం ఈ మార్కెట్ ప్లేస్ అభివృద్ధి ప్రక్రియ ప్రారంభదశలోనే ఉంది. ఇది గనుక వాడుకలోకి వస్తే.. కోడింగ్, ఫైనాన్స్, నర్సింగ్ సహా పలు రంగాలకు చెందిన వృత్తి నిపుణులు ఏఐ చాట్‌బాట్‌లతో కనెక్ట్ అవుతారు. వాటి సమాధానాలు, కచ్చితత్వాన్ని వారు సమీక్షిస్తారు. ఇందుకుగానూ నిపుణులు తమ స్కిల్స్‌ను బట్టి గంటకు రూ.3,300 నుంచి రూ.14,000 సంపాదించే అవకాశం ఉందని లింక్డిన్‌లోని లిస్టింగ్స్ బట్టి తెలుస్తోంది. భాషా నిపుణులకు ఈ వేదిక ఆదాయవనరుగా మారనుంది. ఏఐ సిస్టమ్స్‌లో లోపాలను గుర్తించే రెడ్ టీమ్ టెస్టర్లు గంటకు 40 నుంచి 50 డాలర్లు సంపాదించవచ్చని పేర్కొంది. ఈ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను సృష్టించే రంగంలో ఇప్పటికే తీవ్ర పోటీ ఉంది. మెర్కర్, సర్జ్ ఏఐ వంటి సంస్థల్లోకి భారీ పెట్టుబడులు వచ్చాయి. ఈ ఏఐ ట్రైనింగ్ ఇండస్ట్రీ ప్రస్తుతం ఫ్రీలాన్స్ కంట్రిబ్యూటర్లపై ఆధారపడుతోంది. డేటా గోప్యత, భద్రతాపరమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో ప్రముఖ సంస్థ మైక్రోసాఫ్ట్ నేతృత్వంలోని లింక్డిన్ ఈ రంగంలోకి ఎంటర్ అవుతోంది.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు..

# చైనా నాలుగు పాయింట్ల ప్రతిపాదన



చైనా :పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమవు తుండడంపై చైనా ఆందోళన వ్యక్తం చేసింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తాజాగా బీజింగ్‌లో అబుదాబి క్రౌన్‌ప్రిన్స్ మహమ్మద్ బిన్ జాయేద్‌తో సమావేశ మయ్యారు. ఈక్రమంలోనే గల్ఫ్ దేశాల్లో శాంతి, స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిం చాలని పేర్కొన్నారు. ఈ మేరకు జిన్‌పింగ్ నాలుగు అంశాలతో శాంతి ప్రతిపాదనను క్రౌన్‌ప్రిన్స్ ముందుం చినట్లు చైనా ప్రభుత్వ రంగ మీడియా కథనం వెల్లడించింది. ఈ ప్రతిపాదనలో శాంతియుత సహజీవనం, జాతీయ సార్వ భౌమాధికారం, చట్టబద్ధమైన అంత ర్జాతీయ పాలన, అభివృద్ధి, ప్రపంచ భద్రత వంటి అంశాలు ఉన్నట్లు సమాచారం. మరోవైపు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ రెండ్రోజుల అధికారిక పర్యటన నిమిత్తం మంగళవారం చైనాకు చేరుకున్నారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో కీలకమైన అంతర్జాతీయ విషయాలతో పాటు.. ద్వైపాక్షిక అంశాలపైనా చర్చలు జరపనున్నట్లు రష్యా విదేశాంగ శాఖ వెల్లడించింది.

# భారతదేశంలో 25 లక్షల మంది పేదరికంలోకి వెళ్లే ప్రమాదం

## యుఎన్ నివేదిక



జెనీవా : పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం, సైనిక ఉద్రిక్తతల కారణంగా భారత్ లోని 25 లక్షల మంది ప్రజలు పేదరికంలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి నివేదిక తెలిపింది. దేశంలో మానవ అభివృద్ధి పురోగతిలో కొంత నష్టాన్ని చవిచూడవచ్చని అంచనా వేసింది. -పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తత : ఆసియా, పసిఫిక్ అంతటా మానవాభివృద్ధి ప్రభావాలు' అనే టైటిల్ తో ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్ డిపి) మంగళవారం ప్రాథమిక అంచనా నివేదికను విడుదల చేసింది. ఈ సంఘర్షణలు ఆసియా, పసిఫిక్ అంతటా మానవపురోగతిపై ఒత్తిళ్లను తీవ్రతరం చేస్తోందని అంచనా వేసింది. యుద్ధ సంక్షోభంతో పెరిగిన ఇంధనం, రవాణా, ముడిసరుకుల వ్యయం కుటుంబాల కొనుగోలు శక్తిని తగ్గిస్తోంది, ఆహార అభద్రతను పెంచుతోంది, ప్రభుత్వ బడ్జెట్లపై భారం మోపుతోంది, జీవనోపాధిని బలహీనపరుస్తోంది. ప్రాథమిక అంచనా ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా 88 లక్షల మంది ప్రజలు పేదరికంలోకి జారిపోయే ప్రమాదంలో ఉన్నారని, పశ్చిమాసి సైనిక ఉద్రిక్తత కారణంగా ఆసియా -పసిఫిక్ కు 299 బిలియన్ డాలర్ల వరకు నష్టం వాటిల్లవచ్చని పేర్కొంది.

భారతదేశంలో పేదరికం సుమారు 4,00,000 నుండి 25లక్షలకు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు నివేదిక పేర్కొంది. ఈ సంఘర్షణ ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా పేదరికంలోకి వెళ్లే వారి సంఖ్య వివిధ పరిస్థితులలో సుమారు 19 లక్షల నుండి సుమారు 88 లక్షలకు పెరుగుతుందని, దీనిలో దక్షిణాసియా వాటా అత్యధికంగా ఉంటుందని, ఇది సుమారు 17 లక్షల నుండి 80 లక్షలకు పైగా ఉంటుందని నివేదిక తెలిపింది. దక్షిణాసియాలో జనాభా పరిమాణం, ఆదాయ, వ్యయాల హెచ్చుతగ్గులకు ఎక్కువగా గురికావడాన్ని ఇది ప్రతిబింబిస్తుందని వెల్లడించింది. అయితే చైనాలో ఈ ప్రభావం మితంగా ఉంటుందని, పేదరికంలోకి నెట్టివేయబడే వారి సంఖ్య సుమారు 1,15,000 నుండి 6,20,000 వరకు ఉండవచ్చని నివేదిక అంచనా వేసింది.

సైనిక సంఘర్షణ (28 రోజులే అయినప్పటికీ, 8 నెలల సర్దుబాటుతో కూడిన అత్యంత తీవ్రమైన పరిస్థితి ) కారణంగా పేదరికంపై పడే ప్రభావాన్ని నివేదిక హైలెట్ చేసింది. భారతదేశంలో పేదరికం రేటు 23.9శాతం నుండి 24.2శాతానికి పెరుగుతుందని, దీంతో 24,64,698మంది ప్రజలు పేదరికంలోకి నెట్టివేయబడతారని నివేదిక అంచనా వేసింది. సంక్షోభానికి ముందు 35.15లక్షల మంది పేదరికంలో ఉండగా, సంక్షోభానంతరం ఈ సంఖ్య 35.40 లక్షలకు చేరుతుందని అంచనా వేసింది. ఈ ప్రాంతంలోని దేశాల మానవ అభివృద్ధి సూచిక (హెచ్ డిఐ)పై యుద్ధ ప్రభావాన్ని యుఎన్ డిపి అంచనా వేసింది. ఇరాన్ హెచ్ డిఐ సుమారుగా ఒకటి నుండి ఒకటిన్నర సంవత్సరాల మానవాభివృద్ధి పురోగతికి సమానమైన మొత్తంలో క్షీణత ఉండవచ్చని సూచించింది. భారతదేశంలో హెచ్ డిఐ పురోగతిలో సుమారు 0.03శాతం నుండి 0.12 సంవత్సరాల నష్టాన్ని ఎదురవవచ్చని అంచనా వేసింది. తర్వాత నేపాల్ సుమారు 0.02శాతం నుండి 0.09 సంవత్సరాలు, వియత్నాం 0.02శాతం నుండి 0.07 నష్టాన్ని ఎదుర్కోవచ్చని అంచనా వేసింది. చైనాలో పరిమితంగా సుమారుగా 0.01-0.05 సంవత్సరాల పరిధిలో ఉంటుందని పేర్కొంది.

# నైజీరియాలో విషాదం

## సంతపై పడిన బాంబులు - 100 మందికి పైగా మృతి



అబుజా : నైజీరియాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఈశాన్య ప్రాంతంలోని యోబె రాష్ట్రంలో ఉగ్రవాదుల స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని సైన్యం జరిపిన వైమానిక దాడి మిస్ఫైర్ అయి వారపు సంతపై ఆ బాంబులు పడటంతో 100 మందికి పైగా గ్రామస్థులు ప్రాణాలు కోల్పోయారు. జిలి గ్రామంలో సంత జరుగుతున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకారం, ఈ దాడిలో కనీసం 100 మందికి పైగా మరణించగా, రాయిటర్స్ నివేదికల ప్రకారం సంఖ్య 200 దాటింది.. మృతుల్లో మహిళలు, పిల్లలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. నైజీరియా వైమానిక దళం తమ లక్ష్యం ఉగ్రవాదుల స్థావరం, లాజిస్టిక్స్ కేంద్రాలే నని, “ఖచ్చితమైన దాడి” జరిపినట్లు పేర్కొంది. అయితే, ఈ ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేశ మాజీ ఉపాధ్యక్షుడు అటికు అబుబకర్ ఈ దాడిని ఖండిస్తూ, ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈశాన్య నైజీరియాలో బోకో హరామ్, ఐఎస్ డబ్ల్యూఏపీ వంటి ఉగ్రవాద చర్యలు గ్రూపుల పై సైన్యం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 2017 నుంచి సైన్యం చేసిన దాడుల్లో జరిగిన పొరపాట్ల కారణంగా వందలాది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు అసోసియేటెడ్ ప్రెస్ అంచనా వేసింది. ఈ తాజా ఘటనపై స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ డిమాండ్ చేసింది.

# ఇరాన్ - అమెరికాల మధ్య

## త్వరలో తదుపరి దశ చర్చలు : పాకిస్థాన్



ఇస్లామాబాద్ : ఇరాన్ -అమెరికా తదుపరి చర్చల దశ త్వరలో ఉండవచ్చని పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. సోమవారం పార్లమెంట్ భవనం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు ఎటువంటి ప్రతికూల పరిణామాలు చోటుచేసుకోలేదని, దీంతో చర్చలు కొంత మేర ఫలించాయన్న భావన కలిగిందని అన్నారు. కొనసాగుతున్న దౌత్య ప్రయత్నాలు నిర్మాణాత్మక దిశలో సాగుతున్నాయని సూచించారు. శనివారం అమెరికా, ఇరాన్ మధ్య 21గంటల పాటు చర్చలు జరిగినప్పటికీ, శాశ్వత శాంతి ఒప్పందం కుదుర్చుకోవడంలో విఫలమైన సంగతి తెలిసిందే. ఈ చర్చల్లో ఇరు దేశాల ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# హంగేరీలో ముగిసిన ఓర్బన్ శకం

## యువ నేత పీటర్ మాగ్యార్ సంచలన విజయం



బుడాపెస్ట్ : హంగేరీ రాజకీయాల్లో దశాబ్ద కాలానికి పైగా సాగిన విక్టర్ ఓర్బన్ శకానికి తెరపడింది. యువ నాయకుడు పీటర్ మాగ్యార్ ప్రభంజనంతో హంగేరీలో పెను మార్పులు చోటుచేసుకున్నాయి. తాజాగా జరిగిన హంగేరీ సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వెలువడ్డాయి. గత 16 ఏళ్లుగా తిరుగులేని నాయకుడిగా ఉన్న విక్టర్ ఓర్బన్ ఘోర పరాజయాన్ని మూటగట్టు కున్నారు. ‘టిస్జా’ పార్టీకి చెందిన యువ సంచలనం పీటర్ మాగ్యార్ ఈ ఎన్నికల్లో విజయ కేతనంతో హంగేరీ రాజకీయాలను మలుపు తిప్పారు. హంగేరీలోని 199 స్థానాలు శాసనసభలో పీటర్ మాగ్యార్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. ఓట్ల లెక్కింపు తుది దశకు వచ్చేసరికి టిస్జా పార్టీ మూడింట రెండు వంతుల మెజారిటీతో ఏకంగా 138 స్థానాలను కైవసం చేసుకునే దిశగా దూసుకుపోతోంది. బుడాపెస్ట్లోని డాన్యూబ్ నది ఒడ్డున చేరిన వేలాది మంది మద్దతుదారుల మధ్య మాగ్యార్ తన విజయాన్ని ప్రకటించారు.

**ఉక్రెయిన్ కు ఉపశమనం..**

ఓర్బన్ ఓటమితో యూరోపియన్ యూనియన్ లో హంగేరీ వ్యవహరిస్తున్న వైఖరికి తెరపడనుంది. గతంలో ఉక్రెయిన్కు అందాల్సిన 90 బిలియన్ యూరోల (వి105 బిలియన్) రుణాన్ని ఓర్బన్ అడ్డుకున్నారు. ఇప్పుడు పీటర్ మాగ్యార్ అధికారంలోకి రావడంతో ఈ నిధుల విడుదలకు మార్గం సుగమం అయ్యే అవకాశం ఉందని సమాచారం. హంగేరీ తిరిగి యూరోపియన్ యూనియన్ లో చేరడం వల్ల రష్యా-ఉక్రెయిన్ యుద్ధ పరిణామాల్లో కూడా మార్పులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. తన ఓటమిని అంగీకరిస్తూ ఓర్బన్ భావోద్వేగ ప్రకటన చేశారు.

# స్టాలిన్ ఇంటి ఇంటికీ ప్రచారం




వెల్లోర్ (తమిళనాడు) : ఏప్రిల్ 23న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ మంగళవారం వెల్లూరులో ఇంటి ఇంటి ప్రచారం మొదలు పెట్టారు. వెల్లూరు నియోజక వర్గం నుంచి డిఎంకె అభ్యర్థి పి. కార్తికేయన్ పోటీ చేయ నున్నారు. ఈయ నకు ప్రత్య ర్థిగా ఎఐఎడిఎంకె తపు ఎస్ఆర్‌కె అప్పు బరిలో ఉన్నారు.

నేడు స్టాలిన్ చేపట్టిన ప్రచారంలో డిఎంకె అభ్యర్థిని గెలిపించమని ప్రజల్ని కోరారు. తన ప్రచారంలో ఓ టీ దుకాణం వద్ద ఆగి.. స్టాలిన్ ప్రజలతో ముచ్చటించారు.

# ఇప్పుడే ఏం పెరిగింది..

## రానున్న రోజుల్లో ఇంకా చూస్తారు

### అమెరికా మంత్రి




పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది. దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ హెచ్చరించారు. హర్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. వాషింగ్టన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. “హర్మూజ్‌లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు కూడా” అని వ్యాఖ్యానించారు. చమురు ధరలు తగ్గొచ్చని కొద్దిరోజుల క్రితం ఆయనే వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు.

**భారీగా తగ్గిన చమురు ఉత్పత్తి..**

ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడ పోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది.ఇదిలాఉంటే.. హర్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది.

# దిగ్బంధనం మొదలైంది!

**- నౌకలను అడ్డుకుంటున్న అమెరికా బలగాలు - ఇది చట్ట విరుద్ధం : ఇరాన్**

**- ఇటువైపు వస్తే నాశనమే : ట్రంప్ - సంయమనం అవసరమన్న చైనా**



వాషింగ్టన్, టెహరాన్ : పశ్చిమాసియాలో తాజా పరిణామాలు మరోసారి ప్రపంచ దేశాలను వణికి స్తున్నాయి. ఎప్పుడేం జరుగు తుందో తెలియని అనిశ్చితి నెలకొంది. అమెరికా-ఇరాన్ చర్చలు విఫలం కావడం, మరోవైపు హోర్మూజ్‌ను ఎలాగైనా తమ అదుపులోకి తెచ్చుకుంటామని, అందుకోసం ఆ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ట్రంప్ అన్నంతపనిచేశారు. చర్చల ప్రక్రియకు ముందే హోర్మూజ్ జలసంధి వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న అమెరికన్ బలగాలు ట్రంప్ ఆదేశాల మేరకు దిగ్బంధనానికి దిగాయి. . భారత కాలమానం ప్రకారం రాత్రి 7.30గంటలకు ట్రంప్ పెట్టిన గడువు ముగిసింది. ఆ వెంటనే అమెరికన్ నౌకాదళం పెద్ద సంఖ్యలో రంగంకి దిగింది. ఇరాన్ పోర్టులకు వెళ్లి. వచ్చే అన్ని నౌకలను అడ్డుకోవడం ప్రారంభించింది. ఇరాన్‌తో సంబంధంలేని ఇతర దేశాల పోర్టుల్లోకి వెళ్లి వచ్చే నౌకలను ఆపబోమని, ఇరాన్ పోర్టు వైపు వెళ్లడానికి ప్రయత్నించినా, అక్కడ నుండి రావడానికి ప్రయత్నించినా అడ్డుకుంటామని అమెరికా నౌకాదళం ప్రకటించింది. ఈ చర్యను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఇరాన్ బలగాలు దీనిని చట్ట విరుద్ధమైన చర్యగా, సముద్రపు దొంగతనం కిందకు వస్తుందని ప్రకటించాయి. ఇలాగే కొనసాగితే తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామని ప్రకటించాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియాలో చేసిన పోస్టులో తాము అమలు చేస్తున్న దిగ్బంధనం వైపు ఇరాన్ నౌకలు, ఫాస్ట్ అటాక్ షిప్స్ వస్తే నాశనం చేస్తామని ప్రకటించారు. ఇరాన్‌కు చెందిన 158 నౌకలను అమెరికా దళాలు ఇప్పటికే ధ్వంసం చేశాయని పేర్కొన్నారు. మరోవైపు కాల్పుల విరమణ ఇంకా అమల్లో వుందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సోమవారం ప్రకటించారు.

చట్టవిరుద్ధ డిమాండ్ల మానుకుంటే చర్చలకు సిద్ధం : ఇరాన్

తాజాగా రెండో దఫా చర్చలకు తాము సిద్ధంగానే వున్నామని ఇరాన్ ప్రకటించింది. అమెరికా చట్టవిరుద్ధమైన డిమాండ్లు చేయరాదని, తాము చెప్పే షరతులను వినాలని అలా జరిగినపుడు చర్చలకు తాము సుముఖమేనని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలి తెలిపారు. ఇరాన్ శక్తి సామర్థ్యాలేమిటో అమెరికాకు తెలుసని ఆయన వ్యాఖ్యానించారు. హోర్మూజ్ జలసంధి ఇరాన్ ప్రాదేశిక జలాల్లో వుందని, ఆ జలాలపై తమ హక్కును కాపాడు కుంటామని అన్నారు.

# పశ్చిమ బెంగాల్‌లో ‘ఐప్యాక్ ప్రకంపనలు’




మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఐప్యాక్ సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ వినేష్ చందేల్‌కు దిల్లీ ప్రత్యేక న్యాయస్థానం కస్టడీ విధించింది. 10 రోజుల పాటు ఈడీకస్టడీకి అప్ప గిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో వినేష్‌ను విచా రించిన అనంతరం ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఈ పరిణామాలు చర్చనీయాంశం అయ్యాయి. బెంగాల్‌లో చోటుచేసుకున్న బొగ్గు కుంభ కోణంతో రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ ‘ఐ-ప్యాక్’ సహ వ్యవస్థాపకుడు వినేష్ చందేల్‌కు సంబంధం ఉన్నట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే దిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దీని ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ఈడీ.. చందేల్‌ను విచారించి అరెస్ట్ చేసింది. 2021 నుంచి టీఎంసీ పార్టీకి ఐప్యాక్ సేవలందిస్తోంది. చందేల్ అరెస్ట్‌పై ఐప్యాక్ సంస్థ ఇంతవరకు స్పందించలేదు. బెంగాల్ లోని ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్ మైన్స్‌లో వందల కోట్ల రూపాయల విలువైన బొగ్గు చోరీకి గురైనట్లు 2020లో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇందులో నగదు అక్రమ చలామణి జరిగినట్లు తేల డంతో.. ఈ ఏడాది జనవరిలో ఈడీ దర్యాప్తు చేపట్టి ఐప్యాక్ కార్యాలయంపై దాడులు నిర్వహించింది.

### సూర్యఘర్ పథకం అమలులో

# ఏపీ నెంబర్ వన్ కావాలి: గంటా



**భీమునిపట్నం, ఏప్రిల్ 14 నేటి మనదేశమ్ :** పీఎం సూర్యఘర్ దరఖాస్తులలో దేశంలోనే మొదటిస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సోలార్ ప్యానెల్స్ ఇన్ స్టాలేషన్ లో కూడా అదే స్పూర్తి కొనసాగించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జేవీ అగ్రహారంలో మంగళవారం జరిగిన పీఎం ఎస్సీ, ఎస్టీ సూర్యఘర్ యోజన ఉత్సవ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ. దేశంలో 66.48 లక్షల మంది ప్రజలు సూర్యఘర్ పథకం కావాలని దరఖాస్తు చేసుకోగా అందులో ఆంధ్రప్రదేశ్ నుంచి అత్యధికంగా 14.72 లక్షల మంది ఉన్నారన్నారు. అయితే అందులో కనీసం 10 శాతం మంది కూడా ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఇన్ స్టాల్ చేసుకోకపోవడం విచారకరమని అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు, పార్టీ శ్రేణులు కలిసి ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ఇన్ స్టాలేషన్ లో ప్రస్తుతమున్న 6 వ స్థానం నుంచి ఆంధ్రప్రదేశ్ ను మొదటి స్థానానికి చేర్చాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు రాష్ట్రంలో సోలార్ ప్యానెల్స్ ఉచితంగా ఇస్తున్నామని, అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి ప్రజల మన్ననలు పొందుతున్నామన్నారు. ఈపీడీసీఎల్ ఈఈ సింహాచలం నాయుడు, జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్, ఎమ్మార్వో పి.రామారావు, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, తాత్రాజు అప్పారావు, గరికిన ఎల్లాజీ (కింగ్), పాసి త్రినాథ్, మన్యాల సోంబాబు, గొలగాని నరేంద్ర, తమ్మిన సూరిబాబు, కె.రామానాయుడు, చెట్టుపల్లి గోపీ, జీరు సత్యం, కానూరు అచ్యుతరావు, గరే గుర్నాథ్, నాగోతి సత్యనారాయణ, చెట్టుపల్లి సన్యాసిరావు, బోయి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జనగణన-2027 మొదటి దశలో స్వీయ గణనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**- ప్రతి పౌరుడు స్వీయ గణనలో పాల్గొనడం బాధ్యత గా భావించాలి**
**- ఏప్రిల్ 16 నుండి 30 వరకు 15 రోజుల పాటు స్వీయ గణన పై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు.**
**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.**



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్):** : దేశవ్యాప్తంగా నిర్వహించబడనున్న జనగణన–2027 కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) ప్రక్రియకు ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యంత అవసరమని జీవీఎంసీ కమిషనర్ శ్రీ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వం సూచనల మేరకు, స్వీయ గణన ప్రక్రియను సులభతరం చేయుటకు https:// se.census .gov.in వెబ్‌సైట్ ద్వారా ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించబడినదని, పౌరులందరూ ఈ స్వీయ గణనలో తప్పకుండా నమోదు చేసుకోవాలని మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా నగర పౌరులకు కమిషనర్ తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వీయ గణనకు సంబంధించి ప్రజల్లో అవగాహన పెంపొందించుటకు 2026 ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు 15 రోజులపాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాలలో భాగంగా గ్రామాలు, వార్డులు, కాలనీలు, జాతీయ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి ప్రజా ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. స్వయం సహాయక సంఘాలు (SHGs), మహిళా సంఘాలు, యువ జన సంఘాలు, విద్యార్థులు, వాలంటీర్లు భాగస్వామ్యంతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామన్నారు. ర్యాలీలు, సమా వేశాలు, వీధి నాటకాలు, పోస్టర్లు, పాంప్లెట్లు ద్వారా ప్రచారం చేయబడు తుందని, మీడియా, సోషల్ మీడియా, పలు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విస్తృత ప్రచారం చేపడుతున్నా మన్నారు. ప్రతి కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా https://se. census.gov.in వెబ్‌సైట్ నందు నమోదు చేయడం ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడగలదని,

స్వీయ గణన ప్రక్రియలో పాల్గొనడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని సూచించారు. అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు అన్ని విభాగాల అధికారులు, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జనగణన కార్యక్రమం దేశ ప్రణాళికా రూపకల్పనకు కీలకమైనదని, ప్రజలు పూర్తి సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కోరారు.

# జీవీఎంసీలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 నేటి మనదేశమ్ :**భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ భారతదేశానికి చేసిన అమూల్యమైన సేవలు చిరస్మరణీయమని, దేశానికి ప్రజాస్వామ్య పునాది వేసిన మహోన్నత వ్యక్తి అని, ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం అందరికీ మార్గదర్శకంగా నిలిచిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు పీఎం సత్యవేణి, డివి రమణమూర్తి, ఎస్ఎస్ వర్మ, పి నల్లన్నయ్య , జోనల్ కమిషనర్ బి.రాము, అధికారులు, ఉద్యోగులు, సంఘ నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన అమూల్య సేవలు చిరస్మరణీయమని, భారత రాజ్యాంగ రూపకర్తగా డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి ప్రజాస్వామ్య పునాది వేసిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ద్వారా సాధికారత వంటి ఆయన ఆశయాలు నేటికీ ప్రజా పరిపాలనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ఆయన రూపొందించిన భారత రాజ్యాం గం అందరికీ మార్గ దర్శకంగా నిలిచిం దని తెలిపారు. విద్యను అభ్యసిం చండి, హక్కుల కోసం చైతన్యాన్ని పెంపొందించు కోండి, సంఘటితశక్తిగా ముందుకు సాగండి అనే సూక్తులు అందరికీ స్ఫూర్తి నిస్తున్నాయన్నారు. అలాగే ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరు తమ విధుల్లో ఆచరించి సమా నత్వం, సమగ్ర అభివృద్ధి సాధనకు కృషి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.అనంతరం జీవీఎంసీ అధికారులు మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రతిపాదించిన విలువలను పాటిస్తూ సమగ్ర నగర అభివృద్ధి దిశగా కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన అత్యవసరం

**- "సేఫ్ స్కూల్, సేఫ్ హాస్పిటల్ & ఫైర్ సేఫ్టీ సొసైటీ" లక్ష్యంగా కార్యక్రమాలు..**
**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**






**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్):** జీవీఎంసీ పరిధిలో అగ్నిప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన అత్యవసరమని, సేఫ్ స్కూల్, సేఫ్ హాస్పిటల్ & ఫైర్ సేఫ్టీ సొసైటీ" లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టామని, సంబంధిత పోస్టర్లను ,కరపత్రాలను అన్ని సచివాలయాలకు సరఫరా చేసి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ఫైర్ ప్రివెన్షన్ వింగ్ ఆధ్వర్యంలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు పీఎం.సత్యవేణి ,డి.వి. రమణ మూర్తి ఎస్ .ఎస్.వర్మ ,పి నల్లనయ్య, జోనర్ కమిషనర్ బి రాము , రీజనల్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్. కృపావరం లతో కలిసి జాతీయ అగ్నిమాపక దినోత్సవ కార్య క్రమం నిర్వహించి , అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించే పోస్టర్‌ను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నివారణలో ప్రజల అప్రమత్తత కీలకమని తెలిపారు. "సేఫ్ స్కూల్, సేఫ్ హాస్పిటల్ & ఫైర్ సేఫ్టీ సొసైటీ" లక్ష్యంతో ప్రతి పౌరుడు ఫైర్ సేఫ్టీ నియమాలను పాటించాలని సూచించారు. ఇంటి వద్ద గ్యాస్ సిలిండర్లు, విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజ్ వంటి ప్రమాదాలను ముందుగానే నివారించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠ శాలలు, ఆసుపత్రులు, వాణిజ్య సము దాయాలలో ఫైర్ సేఫ్టీ ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారు లకు సూచించారు. అగ్నిప్రమాదాల సమయంలో భయపడకుండా వెంటనే ఫైర్ సర్వీసులను సంప్రదించాలని, పిల్లలు, వృద్ధులకు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణలో ప్రజల సహకారం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నగరాన్ని సురక్షితంగా ఉంచాలని కమిషనర్ పిలుపునిచ్చారు. అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించే పోస్టర్‌ను , కరపత్రాలను అన్ని సచివాలయాలకు సరఫరా చేసి వార్డు కార్యదర్శులు ద్వారా ప్రజలకు అగ్ని ప్రమాదాలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పరచాలని రీజనల్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్ కృపావరం కు కమిషనర్ ఆదేశించారు. విశాఖ నగరంలో జీవీఎంసీ జోనల్ వ్యవస్థ మరింత విస్తరించిన నేపథ్యంలో 2009లో జీవీఎంసీ నందు ఏర్పాటు చేసిన ఫైర్ విభాగాన్ని మరింత పటిష్ట పరచుకోవాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకంగా ఒక ఫైర్ స్టేషన్ బ్రిగేడు ను ఏర్పాటు చేసుకునేందుకు ప్రతిపాదన సిద్ధం చేయాలని ,అగ్నిమాపక సేవలకు అవసరమగు పరికరాలు, సరంజామా, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని రీజనల్ ఫైర్ ఆఫీసర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, ఫైర్ ప్రివెన్షన్ వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపద సృష్టికి ప్రజల ఆర్థిక స్వావలంబనకు మార్గదర్శి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్




**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఏప్రిల్ 14 :** దేశ సంపద సృష్టికి ప్రజల ఆర్థిక స్వావలంబనకు, మంచి పరిపాలనకు మార్గదర్శిగా నిలిచిన భారత రాజ్యాంగ రూప శిల్పి బాబా సాహెబ్ అంబేద్కర్ కు జాతి మొత్తం రుణపడి ఉంటుందని దళిత సేన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు అన్నారు. కంచరపాలెం ఇందిరానగర్ వన్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా దళిత సేన ఆధ్వర్యంలో ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొల్లమాల అప్పారావు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న రాంజీ మనోజ సక్పాల్ భీమాభాయి దంపతులు చివరి సంతానం 14వ బిడ్డగా జన్మించారని తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా రాజ్యాంగ శిల్పిగా కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి హెచ్ డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డి ఎస్ సి డాక్టర్ రేటు పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కోనసీమ జిల్లాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా 2022 ఏప్రిల్ 2 పేరు మార్చుండి తెలంగాణ ప్రభుత్వం నూతనగా నిర్మించిన సచివాలయ భవనానికి 2022 సెప్టెంబర్ 15 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం అని పేరు పెట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సేన సిటీ కన్వీనర్ గొల్ల మాల మీనా, పట్నాలు మహా లక్ష్మీ, మచ్చా అప్పారావు కమల, పట్నాల శ్రీనివాస్, గొల్లమిల్లి గౌతం, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



# గోపాలపట్నం శాఖా గ్రంథాలయంలో డా బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



**గోపాలపట్నం, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్):** భారతరత్న ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మంగళవారం గోపాలపట్నం శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎన్ వి నరసింహం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ ఎం ఎన్ వి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్పతనాన్ని , జీవిత విశేషాలు వివరిస్తూ భారత రాజ్యాంగ నిర్మాతగా పేరొందిన అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. 2026 రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం గ్రహీత, సామాజిక కార్యకర్త నందవరపు సోములు, గోపాలపట్నం కళా సేవాపీఠం గౌరవ అధ్యక్షుడు చందు సుబ్బారావు లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అంబేద్కర్ ఎప్పటికీ చిరస్మరణీయుడని,ఉన్నత విద్యావేత్త గా సమాజంలో ఉన్న అసమానత అస్పృశ్యత నివారణ కోసం కృషి చేయడమే కాకుండా బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం అందరికీ సమానత్వం ధ్యేయం ఆయన ఆశయమని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వై శశిధర్, ఆవాల ప్రసాద్ ,మల్లేష్, గిరి, కె.దుర్గా, కృష్ణవేణి, వాసు, పాఠకులు, పాల్గొన్నారు.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com